RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 211 | బుధవారం 26 - 02 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-


## కెనడా,మెక్సికోపై 25% టారిఫ్‌లు




- మార్చి 4న అమల్లోకి
- అమెరికన్లకు రెట్టింపు కష్టాలు!
- కెనడా, మెక్సికోపై సుంకాలు
- త్వరలోనే రివెంజ్ టారిఫ్‌లు
- 'ట్రంప్ నిర్ణయాల వల్ల ధరలు పెరుగుతాయ్'

## బంగాళాఖాతంలో భూకంపం


- రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదు
- కోల్‌కతా, భువనేశ్వర్‌ను తాకిన భూప్రకంపనలు




బంగాళాఖాతంలో భారీ భూకంపం సంభవించింది. మంగళవారం ఉదయం 6.10 గంటలకు రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.1 తీవ్రతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. దీని కారణంగా భూకంపం తీవ్రత కారణంగా బంగాల్, ఒడిశాలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగాళాఖాతంలోని సముద్ర గర్భంలో 91 కి.మీ లోతున భూకంపం సంభవించినట్లు ఎక్స్ వేదికగా ఎన్‌సీఎస్ పోస్ట్ చేసింది.

## ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్

- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాల అభివృద్ధి
- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీ
- అత్యధిక పెట్టుబడులు ఆకర్షించిన హైదరాబాద్
- బయో ఆసియా సదస్సులో సీఎం వెల్లడి
- పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనికత




తెలంగాణను రాబోయే పదేళ్లలో ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్‌కేర్ కంపెనీలు, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో బయో ఆసియా సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్‌తో పాటు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సెక్రటరీ జయేశ్ రంజన్ హాజరయ్యారు. ఈ సదస్సు ఇవాళ, రేపు రెండు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఆసియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ముందు నుంచి పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను - వివరాలు 2 లో

## దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్

- మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు
- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి
- ఉప ఎన్నికకు సిద్ధం కావాలని
- ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బీఆర్ఎస్
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు
- గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది
- రాజీనామా చేసి ఉప ఎన్నికకు రా. దమ్ముంటే రా..




## దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగం




- ★ వారి ప్రాణాలు కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యం
- ★ ఎస్ఎల్‌బీసీ ప్రమాద సహాయ చర్యలు పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం,మంత్రులు
- ★ ఎన్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ, జీఎస్ఐ ఇలా 10 సంస్థలకు చెందిన నిపుణులు వారిని రక్షించేందుకు ప్రయత్నం
- ★ డిప్యూటీ సీఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి

## రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది లేదు



ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదు

సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది

ఎన్ని సమస్యలున్నా ప్రజల కోసం కలిసే ఉంటాం

వైఎస్సార్సీపీని ఐదేళ్లు తట్టుకొని నిలబడిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్

తమ ప్రభుత్వం మినిమం గవర్నమెంట్ మ్యాక్సిమం గవర్నెన్స్

సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

శాసనసభ్యులు పౌరులకు ఆదర్శంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైఎస్సార్సీపీ నేతలు అలా ప్రవర్తించవచ్చా అని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు గొడవ, బూతులకు పర్యాయపదాలుగా మారారని విమర్శించారు. చట్టాలు చేయాల్సిన వాళ్లే నియమాలు ఉల్లంఘిస్తే ఎలా అని నిలదీశారు. అసెంబ్లీలో వైఎస్సార్సీపీ విధ్వంసం చూస్తే వివేకా హత్యే గుర్తొచ్చిందని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీపీని ఐదేళ్లు తట్టుకొని నిలబడిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలు అసెంబ్లీలోనే ఇలా ప్రవర్తిస్తే బయట ఇంకెలా ప్రవర్తిస్తారోనని ప్రశ్నించారు. - వివరాలు 2 లో

## శాసనమండలిలో కూటమి - వైఎస్సార్సీపీ సవాళ్లు, ప్రతిసవాళ్లు

- వాడీవేడీ చర్చ
- వీసీలను ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించారని వైఎస్సార్సీపీ సభ్యుల ఆరోపణ
- వైఎస్సార్సీపీకి సవాల్ విసిరిన మంత్రి నారా లోకేశ్
- ఎన్నికల హామీలపై చర్చకు వైఎస్సార్సీపీ
- వాయిదా తీర్మానం
- వాయిదా తీర్మానం తిరస్కరణ
- ఆంగ్ల మాధ్యమంపై వాగ్వాదం
- గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం తెచ్చిందన్న లోకేశ్



శాసనమండలిలో ఎన్డీఏ, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ నడుస్తోంది. ఎన్నికల హామీలు, ఉద్యోగాలపై, వీసీల నియామకాలపై పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. తొలుత మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చను ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రారంభించారు. శాసనమండలిలో ఎన్నికల హామీలపై చర్చకు వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేను రాజు తెలిపారు. తరువాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలిలో చర్చ జరిగింది. టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు మండలిలో చర్చ ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అసత్యాలే చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలు చేశారు. వరుదు కల్యాణి వ్యాఖ్యలను మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాష్ట్రంలో దళితులపై దాడులు చేసింది ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్సీ దళితులకు గుండు కొట్టించారని, మరొక ఎమ్మెల్సీ శవాన్ని డోర్ డెలివరీ చేశారని ఆరోపించారు. దళితుల పట్ల దారుణాలు చేసిన వారంతా కౌన్సిల్?లోనే ఉన్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని స్పష్టం చేశారు.

**బెదిరించలేదు:** ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను బెదిరించారంటూ వరుదు కల్యాణి చేసిన అవాస్తవ స్టేట్‌మెంట్‌ను వెనక్కి తీసుకోవాలని లోకేశ్ కోరారు. సభ్యురాలి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ సభ్యురాలు వరుదు కల్యాణి - వివరాలు 2 లో

## సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేతకు జీవితఖైదు




- కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవితఖైదు
- 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో సంచలన తీర్పు
- సజ్జన్ వయసు ఇప్పుడు 80 ఏళ్ళ
- సిక్కు వ్యతిరేక అల్లర్లలో 2,733 మంది చనిపోయారు
- సజ్జన్ కుమార్ సహా దాదాపు 50 మంది మాత్రమే హత్య కేసుల్లో దోషులు

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది లేదు



తమ ప్రభుత్వం మినిమం గవర్నమెంట్ మ్యాక్సిమం గవర్నెన్స్ అని తెలిపారు. గవర్నర్ సందేశాన్ని వైఎస్సార్సీపీ నాయకులు బాయ్‌కాట్ చేయడం దురదృష్టకరమన్నారు. వారు ఇబ్బంది పెడుతున్నా గవర్నర్ విజయవంతంగా ప్రసంగం పూర్తిచేశారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు."ఎన్డీయే సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్సీపీ నేతలతీరు పట్ల గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు తెలియజేస్తున్నాం. గత ప్రభుత్వం రాజధాని పట్ల 3 ముక్కలాట ఆడింది. వైఎస్సార్సీపీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించాం. అప్పటి సర్కార్ ఐదేళ్లలో కేవలం 1800 కిలోమీటర్ల సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4000ల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు వేశాం. మా హయాంలో 22,000లకు పైగా గోకులాలు నిర్మించాం. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది." – పవన్ కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి.'గత ప్రభుత్వంలో అటవీశాఖ మంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకొన్నారు. కర్ణాటక అధికారులు పట్టుకొన్న ఎర్రచందనం వేల వేస్తే వారికి రూ.185 కోట్లు వచ్చింది. పొలంగూడ గిరిజన గ్రామానికి రోడ్డు వేయడం వల్ల డోలి మోతలు తప్పాయి. అక్కడికి అంబులెన్స్‌లు వెళ్లి ప్రాణాలు కాపాడుతున్నాయి. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్లాట్లు వేసేందుకు సిద్ధపడింది' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నదని పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్ని సమస్యలున్నా ప్రజల కోసం కలిసే ఉంటామని స్పష్టంచేశారు. తాము కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్లేనని చెప్పారు. తమను అగౌరవపరిచేలా మాట్లాడినా కలిసే ఉండనున్నట్లు తెలిపారు. 15 ఏళ్లపాటు కలిసే అధికారంలో ఉంటామని వివరించారు. ఏపీలో ప్రతిపక్షం అనేది లేదని ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగం

దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా చేయాల్సిన పనులు అన్నీ చేస్తున్నామని తెలిపారు. వారి ప్రాణాలు కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని, ఎన్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ, జీఎస్ఐ ఇలా 10 సంస్థలకు చెందిన నిపుణులు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. రేపు ఎన్‌జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు రానున్నారని వెల్లడించారు. గంటకోసారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.సమీక్ష సమావేశం : ఎస్ఎల్‌బీసీ ఘటనాస్థలిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. సహాయ చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుజూపల్లి, కోమటిరెడ్డి పర్యవేక్షించారు. సహాయచర్యల పర్యవేక్షణ తర్వాత జేపీ కార్యాలయంలో కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.అప్పటి ప్రమాదాలపై మేం రాజకీయం చేయలేదు : ఎస్ఎల్‌బీసీ సహాయ చర్యలపై విమర్శలను తప్పుబట్టిన మంత్రి ఉత్తమ్ చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని తెలిపారు. సీనియర్ మంత్రులం ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. విమర్శించే వారు తమ హయాంలో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో పేలుడు జరిగి 8 మంది చనిపోయారని, కాళేశ్వరం సొరంగ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలోని ప్రమాదాలపై తాము రాజకీయం చేయలేదని అన్నారు.

## సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేతకు జీవితఖైదు



దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ఢిల్లీలోని ఓ కోర్టు మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. ఆ మారణకాండ సందర్భంగా జరిగిన ఓ హత్య కేసులో ఈనెల (ఫిబ్రవరి) 12వ తేదీనే దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు శిక్షను విధించింది. స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ఈమేరకు తీర్పు ఇచ్చారు. అయితే సజ్జన్ కుమార్ వయోభారం, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నందున, ఆయనకు మరణశిక్షకు బదులుగా జీవితఖైదు శిక్షను విధించినట్లు ఢిల్లీ కోర్టు వెల్లడించింది."సజ్జన్ కుమార్ చేసిన నేరాలు నిస్సందేహంగా క్రూరమైనవే. ఖండించదగినవే. అయితే సజ్జన్ వయసు ఇప్పుడు 80 ఏళ్లు. ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. అందుకే మరణశిక్షకు బదులుగా జీవిత ఖైదును విధించాల్సి వచ్చింది" అని కోర్టు ధర్మాసనం తెలిపింది.ఢిల్లీలో 1984 నవంబరు 1న జస్వంత్ సింగ్ అనే వ్యక్తితో పాటు, అతడి కుమారుడు తరుణ్ దీప్ సింగ్ హత్య జరిగింది. ఇందులో సజ్జన్ కుమార్ ప్రమేయం ఉందని విచారణలో తేలింది. ప్రస్తుతం ఢిల్లీలోని తిహాడ్? జైలులో ఆయన ఉన్నారు. ఈనెల 12న సజ్జన్‌ను దోషిగా నిర్ధరించిన వెంటనే తిహాడ్ జైలుకు ఢిల్లీ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సజ్జన్ మానసిక స్థితిగతుల వివరాలతో తమకు నివేదికను సమర్పించాలని నిర్దేశించింది. ఏదైనా కేసులో దోషులకు గరిష్ఠ స్థాయి కఠిన శిక్షను విధించే ముందు, వారి మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టులకు గతంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చింది. వాటిని పాటించే క్రమంలోనే సజ్జన్ కుమార్ మానసిక ఆరోగ్యంపై తిహాడ్? జైలు నుంచి నివేదికను ఢిల్లీ కోర్టు తెప్పించుకుంది. సజ్జన్ కుమార్ వల్ల హత్యకు గురైన జస్వంత్ భార్య తరఫు న్యాయవాది కోర్టులో బలంగా వాదనలు వినిపించారు. సజ్జన్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. హత్య కేసుల్లో దోషులుగా తేలే వారికి గరిష్ఠంగా మరణశిక్ష, కనిష్ఠంగా జీవితఖైదు శిక్షను విధిస్తుంటారు.

**కేసు విచారణ సాగిందిలా!**

జస్వంత్, అతడి కుమారుడు తరుణ్ దీప్ సింగ్ హత్య వ్యవహారంలో తొలుత ఢిల్లీలోని పంజాబీ బాఘ్ పోలీస్? స్టేషన్‌లో కేసు నమోదైంది. తదుపరిగా దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణను చేపట్టింది. 1984 నవంబరు 1న జరిగిన ఈ హత్య కేసులో ప్రాథమిక ఆధారాలు లభించడం వల్ల ఎట్టకేలకు 2021 డిసెంబరు 16న సజ్జన్ కుమార్‌పై కోర్టులో అభియోగాలను నమోదు చేశారు. "1984 నవంబరు 1న జస్వంత్ ఇంటిపై పెద్దసంఖ్యలో అల్లరిమూకలు దాడి చేశారు. ఆ గుంపునకు సజ్జన్ కుమార్ సారథ్యం వహించారు. జస్వంత్ ఇంట్లోని వారిపై దాడి చేసేలా అల్లరి మూకలను సజ్జన్ రెచ్చగొట్టారు" అని అభియోగాల్లో ప్రస్తావించారు. ఈ ఘటనలో జస్వంత్ ఇంటిని అల్లరి మూకలు లూటీ చేసి నిప్పుపెట్టారు. ఈ విషయంలో ఇప్పటి వరకు జస్వంత్ భార్య ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా సుదీర్ఘ న్యాయపోరాటాన్ని కొనసాగించారు.

**నానావతి కమిషన్ రిపోర్టులో కీలక అంశాలు**

ఢిల్లీలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లు, తదనంతర పరిణామాలపై విచారణ కోసం నానావతి కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అది ఒక నివేదికను రూపొందించింది. దాని ప్రకారం, సిక్కు వ్యతిరేక అల్లర్లలో 2,733 మంది చనిపోయారు. ఈ మారణహోమం జరిగిన తర్వాత ఢిల్లీలోని ఎంతో మంది బాధితుల ఫిర్యాదు మేరకు 587 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. వీటిలో సరైన సమాచారం లేదంటూ 240 ఎఫ్ఐఆర్‌లను మూసేశారు. 250 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యారు. కేవలం 28 కేసుల్లోని 400 మంది నిందితులకు మాత్రమే శిక్షలు పడ్డాయి.సజ్జన్ కుమార్ సహా దాదాపు 50 మంది మాత్రమే హత్య కేసుల్లో దోషులుగా తేలారు. అప్పట్లో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీలో ప్రభావవంతమైన నేతగా సజ్జన్ వ్యవహరించేవారు. ఢిల్లీలోని పాలం కాలనీలో 1984 నవంబరు 1, 2 తేదీల్లో జరిగిన ఐదుగురి హత్యల వ్యవహారంలో నిందితుడిగా సజ్జన్ కుమార్ ఉన్నారు. ఆ కేసులో ఢిల్లీ హైకోర్టు కూడా గతంలో ఆయనకు జీవిత ఖైదు శిక్షను విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఇప్పుడది దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. ఢిల్లీ హైకోర్టులోనూ ఆయన మరో అప్పీల్ పిటిషన్ వేశారు.

# కెనడా,మెక్సికోపై 25% టారిఫ్‌లు



మొదటిపేజీ తరువాయి

కెనడా, మెక్సికో ఉత్పత్తులపై ప్రకటించిన 25 శాతం సుంకాలను నెల రోజుల పాటు తాత్కాలికంగా నిలుపుదల చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవి మార్చి 4వ తేదీన అమల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అంతేకాదు అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న దేశాలపై ఏప్రిల్ నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ట్రంప్ నిర్ణయం వాణిజ్య యుద్ధానికి దారి తీసి ధరల పెరుగుదలకు కారణమవుతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.కెనడా, మెక్సికోపై విధించిన 25 శాతం సుంకాలు మార్చి 4న అమల్లోకి వస్తాయని, ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని ట్రంప్ స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ టారిఫ్‌లు ఫిబ్రవరి 4న అమలు కావాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్ బామ్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపిన అనంతరం ఇరు దేశాలపై విధించిన అదనపు సుంకాలను నెలరోజుల పాటు తాత్కాలికంగా ట్రంప్ నిలిపివేశారు. ఇన్నాళ్లు కెనడా, మెక్సికోలే కాకుండా చాలా దేశాలు తమపై అధిక సుంకాలు విధించాయని, తమ నిధులను దుర్వినియోగం చేసి, ప్రయోజనాలు పొందాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర దేశాలు అమెరికా ఉత్పత్తులపై ఎంత సుంకాలు విధిస్తున్నాయో తాము కూడా ఆయా దేశాల ఉత్పత్తులపై అంతే సుంకాలు విధిస్తామని తెలిపిన ట్రంప్ ఈ ప్రతీకార సుంకాలు ఏప్రిల్ నుంచి మొదలుకావొచ్చని తెలిపారు.

**'ట్రంప్ నిర్ణయాల వల్ల ధరలు పెరుగుతాయ్'**

అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు ధరల పెరుగుదలకు దారి తీసి, అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నిత్యావసరాల ధరలు మరింత పెరిగి, అమెరికన్ల కష్టాలు రెట్టింపు కావచ్చని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామంతో అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశాలున్నాయని యేల్‌లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది. ఈ అంశంలో ట్రంప్ వాదన మరోలా ఉంది. అమెరికా దిగుమతులపై విధించే సుంకాలు ఆదాయాన్ని పెంచుతాయని, అమెరికా ప్రభుత్వ బడ్జెట్ లోటును భర్తీ చేస్తాయని, కార్మికులకు కొత్త ఉద్యోగాల సృష్టి జరుగుతుందని ట్రంప్ అంటున్నారు. మళ్లీ అమెరికా సుసంపన్నంగా మారుతుందని అన్నారు. అమెరికా విధించే సుంకాల వల్ల వినియోగదారులు, రిటైలర్లు, తయారీదారులపై భారం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ధరల పెరుగుదల అంశం ప్రధానంగా నిలిచింది. బైడెన్ హయాంలోని పెరిగిన ధరలను అదుపులోకి తెస్తారని భావించే ట్రంప్‌నకు ఓటర్లు పట్టంకట్టారు. కానీ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు ధరల పెరుగుదల దిశగా సాగుతున్నాయి. కెనడా, మెక్సికో, ఐరోపా దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తే ధరలు మరింత పెరగనున్నాయి.అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తమ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాతోపాటు చైనాపైనా ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికో నుంచి అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ఆర్డర్లపై సంతకం చేశారు. కెనడా నుంచి అమెరికాకు వచ్చే ఇంధనం, విద్యుత్‌పై మాత్రం 10 శాతం సుంకం విధించారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని చురకలు అంటించారు. అమెరికా సుంకాలు విధిస్తే తాము కూడా ప్రతీకార సుంకాలు విధిస్తామని కెనడా, మెక్సికో ఇప్పటికే ప్రకటించాయి.

# ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనికతతో తమ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ వివరించారు.

**నిపుణుల కృషితోనే జీనోమ్ వ్యాలీ :** నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నాయన్నారు. భారత్‌లోనే ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందన్నారు. దేశంలోనే అత్యధిక ఈవీల విక్రయం హైదరాబాద్‌లోనే నమోదైందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు తెస్తున్నామని చెప్పారు."ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తాం. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లు అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేస్తాం. ఏపీలోని పోర్టుకు కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా కల్పిస్తాం."
– రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**దిగ్గజ కంపెనీలకు విజ్ఞప్తి :** బయో సైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ కేంద్రంగా హైదరాబాద్ మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆవిష్కరణలు, పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలన్నారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలు విస్తరించిందని చెప్పారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలు, ప్రభుత్వ సహకారం అందుకోవాలని సూచించారు. తమతో భాగస్వాములు కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని చెప్పారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.అత్యధిక ఉద్యోగాల కల్పన : దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నంబర్‌వన్‌గా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందన్నారు. దావోస్ వేదికగా రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని గుర్తు చేశారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయన్నారు. లైఫ్ సైన్సెస్‌లో గతేడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు.'ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మా కంపెనీలు మాతో ఎంవోయూలు చేసుకున్నాయి. జర్మన్ కంపెనీ మిల్టెని ఇక్కడ సెల్, జన్యు చికిత్స ప్రారంభించింది. మరో 4 ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నాం. పాతికేళ్లుగా ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్‌పవర్ హౌస్‌గా హైదరాబాద్‌కు పేరు. ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను గతేడాది విజయవంతంగా నిర్వహించాం. జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు పొందిన పాట్రిక్‌సన్‌కు అభినందనలు' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ బయో ఆసియా సదస్సులో అంతర్జాతీయ ఫార్మా, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీల సీఈవోలు, ఛైర్మన్లు పాల్గొన్నారు. ఏఐ ఆధారంగా లైఫ్ సైన్సెస్, క్లినికల్ ట్రైల్స్‌లో మరింత సులువుగా పరిశోధనలు ఉత్పత్తులు తయారీపైన ప్రపంచవ్యాప్తంగా ఆలోచనలు, విధి విధానాలను ఇచ్చిపుచ్చుకోవడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, ఫార్మారంగ నిపుణుల ఉపన్యాసాలతో సదస్సు కొనసాగుతోందన్నారు.

# శాసనమండలిలో కూటమి - వైఎస్సార్సీపీ సవాళ్లు, ప్రతిసవాళ్లు

మొదటిపేజీ తరువాయి



ఎగతాళిగా మాట్లాడటం సరైంది కాదన్న లోకేశ్, గత ఐదేళ్లతో వైఎస్సార్సీపీ తీసుకురాలేని నిధులను 5 నెలల్లోనే తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో రాజీనామా చేయించింది వైఎస్సార్సీపీ సర్కారే అని, ఇప్పుడు మాపై నిందలు మోపడం సరైంది కాదని నారా లోకేశ్ అన్నారు.గత వైఎస్సార్సీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థ ధ్వంసమైందని, రీసర్వే పేరుతో రికార్డులు తారుమారు చేసి తగాదాలు సృష్టించారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని, నిధులన్నీ దారి మళ్లించి వైఎస్సార్సీపీ నేతల జల్సాలకు వెచ్చించారని మండిపడ్డారు. ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని, జగన్ నిర్వాకం చూసి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు.

**ఆంగ్ల మాధ్యమంపై వాగ్వాదం :** ఈ సమయంలో ఆంగ్ల మాధ్యమం అంశంపై కూటమి సభ్యులు, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే విధంగా 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని గవర్నర్ ప్రసంగంలో ముందే ఎలా చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ ప్రశ్నించారు. ?దీనిపై మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా ఒప్పందాలు జరిగాయని, కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ అన్నారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని చెప్పట్లేదని, పరిశ్రమలు వచ్చిన తర్వాత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల ముందే ఎన్డీయేకు మద్దతు తెలిపామని, మేం పదవులు ఏమీ కోరలేదని, రాష్ట్రానికి నిధులివ్వాలని అడిగామన్నారు. తమపైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడినట్లు మేము చెప్పినట్లు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని జగన్ అన్నారని, ఆ విషయం ఏమైందని నిలదీశారు. టీడీపీ, జనసేన రెండూ కలిసి ఎన్డీయేకు మద్దతు తెలిపాయని, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ముందుగానే చెప్పామన్నారు. కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకువస్తున్నామని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపామని, నిధులు తెచ్చామని గుర్తు చేశారు. రైల్వే జోన్?ను తీసుకువచ్చింది తామే అనే విషయాన్ని తెలుసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అవరావతికి, పోలవరంకు నిధులు తెచ్చామని తెలిపారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న పులివెందుల ఎమ్మెల్యే ఐదేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో కేంద్రంలో అన్ని బిల్లులకూ సపోర్టు చేశారని, ఐదేళ్లలో ఏం చేశారో, ఎం తెచ్చారో చెప్పాలని లోకేశ్ నిలదీశారు.తాము అధికారంలోకి రాగానే రూ.13 వేల కోట్లు రాష్ట్రానికి తీసుకొచ్చామని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం తెచ్చిందన్న లోకేశ్, అమరావతి, పోలవరానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సహకారం చాలా అవసరమని అన్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు కల్పించేందుకు 2-3 ఏళ్లు పడతాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారని, 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గవర్నర్ ప్రసంగంలో తెలిపారని లోకేశ్ స్పష్టం చేశారు.

**వీసీల నియామకాలపై విమర్శలు :** రాష్ట్రంలో ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేశారని, వారిని బెదిరించి మూకుమ్మడిగా రాజీనామా చేయించారంటూ వైఎస్సార్సీపీ సభ్యులు ఆరోపించారు. వీసీలను ఎవరూ బెదిరించలేదు, వాళ్ల రాజీనామాకు ప్రభుత్వానికి సంబంధం లేదని మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు గవర్నర్ ఆధ్వర్యంలో నడుస్తాయని అన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని మండిపడ్డారు. విపక్ష సభ్యులు గవర్నర్‌ను అవమానించేలా మాట్లాడుతున్నారన్న లోకేశ్, వీసీలను ఎవరూ బెదిరించారో నిరూపించి మాట్లాడాలని సవాల్ విసిరారు.ఆధారాలు లేకుండా పెద్దల సభలో అసత్యాలు మాట్లాడవద్దన్న లోకేశ్, వర్సిటీల్లో 2019 నుంచి జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామని అన్నారు. ఆధారాలు సమర్పిస్తే విచారణ జరిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదన్న లోకేశ్, చర్యలు తీసుకుంటున్నాం కాబట్టే ఇప్పటికే ఒకరు జైల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనికి స్పందిస్తూ, ఎలాంటి విచారణైనా చేయించుకోండని, ఎవరూ భయపడట్లేదని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి, సభలో పరిణామాలు వేరుగా ఉన్నాయని, దీనికి నిరసనగా వాకౌట్? చేస్తున్నట్లు బొత్స తెలిపారు.

# దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్



మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు.. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం కావాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు గుంజుకునే ప్రయత్నం చేసిండు రేవంత్ రెడ్డి. కానీ స్థానిక రైతులు అధికారులకు నిరసన తెలిపి అక్కడ్నుంచి పంపించేశారు. ఇక రేవంత్ రెడ్డికి అహం దెబ్బతిని 40 మందిని జైల్లో పెట్టించిండు. అందులో దళిత, గిరిజన రైతులు ఉన్నారు. వారందరిని పరిగి, సంగారెడ్డి, చర్లపల్లి జైలుకు పంపించారు. ఆ రైతుల తరఫున అన్ని కమిషన్లను కలిసి సీఎం రేవంత్ ప్రవర్తనతో పాటు కాంగ్రెస్ పాలకుల గురించి వివరించాం. మొత్తానికి న్యాయపోరాటం చేసి రైతులను జైళ్ల నుంచి విడిపించామని కేటీఆర్ గుర్తు చేశారు.

**కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు**

ఇక ఇటీవలే నేను లగచర్ల పోయాను. 30 వేల మందికి పైగా తరలివచ్చారు. రేవంత్ రెడ్డిని తరిమికొడుతాం అని హెచ్చరించారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు.. మీ కడియం శ్రీహరి ఉంటాడా అని అడుగుతున్నాను. తెల్లారిలేస్తే నీతులు మాట్లాడుతడు.. ప్రపంచంలో నా కంటే మేధావి ఎవరు లేరన్నట్టు ప్రవర్తిస్తుండు.. ఆ లెవల్‌లో ఫోజులు కొడుతుండు కడియం శ్రీహరి. మరి నీతివంతమైన డైలాగులు కొట్టే పెద్దమనిషి.. ఏమన్న ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రా. దమ్ముంటే రా.. భీకరమైన డైలాగులు ఎందుకు.. నిజంగా నీవు చేరిన కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందనుకుంటే రాజీనామా పెట్టు.. ఉప ఎన్నికకు రా. సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నాం.. న్యాయం జరుగుతది.. 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. బరాబర్ కొట్లాడాలి.. వీళ్ల సంగతేంటో తేల్చాలి అని కేటీఆర్ అన్నారు.

**గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది**

మోసపోయామని ప్రజలకు కూడా అర్థమైంది.. ప్రజలకు కూడా తెలియాలి.. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తది.. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతనే కేసీఆర్ విలువ తెలుస్తుంది. ప్రజలకు కూడా తెలిసిరావాలి. రుణమాఫీ లేదు, రైతుబంధు, కల్యాణలక్ష్మి లేదు. తెలంగాణ రైతులకు టకీటకీమని డబ్బులు పడడం లేదు కానీ.. టకీటకీమని ఢిల్లీలో మాత్రం మోగుతుంది.. ఎందుకంటే పదవిని కాపాడుకోవాలి కాబట్టి. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వద్ద దోచుకుని ఢిల్లీలో అప్పజెప్పుతుండు అని కేటీఆర్ ఆరోపించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
బుధవారం 26 - 02 - 2025

## ఏడవ వార్షికోత్సవం ఉచిత పతాంజలి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం



**శేర్లింగంపల్లి తెలంగాణ సేన న్యూస్ :** నూనె సురేందర్ గురూజీ మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ గురువుగారికి ఘన సన్మానం షేక్ ఖాసిం మరియు ఆనంద్ రావు, భేరి రామచందర్ యాదవ్ గంట యోగ - జీవితకాల ఆరోగ్యకర జీవితం : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు.నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు అని గుల్మోహర్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు.యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్ మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు.ఏడు సంవత్సరాల నుండి గుల్మోహర్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు.సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీభేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు.ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు.నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్ట్రిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్ నాయక్ ధనలక్ష్మి, కీమ్చంద్, శ్రీశైలం,సురేష్ , శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, మరియు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఫిబ్రవరి :** మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు,జిల్లాలో మొత్తం (16) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, (1112) మంది మేల్, (551) మంది ఫిమేల్, మొత్తం (1663) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు,ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు,చేయడం,జరిగిందని, రేపు అనగా (26) రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాచారంలో ఘనంగా ముగింపు వేడుకల ఉత్సవం



**తెలంగాణ సేన ఫిబ్రవరి :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని కాచారం గ్రామ సమీప కైలాస పుర శ్రీ రేణుక బసవలింగేశ్వర కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో 29వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆశ్రమ వ్యవస్థాపక నిర్వాహకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ కుమారుడు బొగ్గారపు వరుణ్ ప్రణీత దంపతులు శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి సారే చీరే లు సమర్పించారు. రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు చకిలం రమణయ్య రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ నాయకురాల్లు బీచ జయశ్రీ రవికుమార్ , ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ లు పాల్గొని శ్రీ భక్తజన సందోహం మధ్య వైభవంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సినీ నిర్మాత సామా శ్రీధర్ కుటుంబ సభ్యులతో పాటు గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు నేతి శ్రీనివాస్, అమర నాగేందర్ గుప్తా, గంగిశెట్టి వెంకటేశం, గంగిశెట్టి ఉమేష్, గందే సంతోష్ కుమార్, గజ్వేల్ ప్రెగ్నపూర్ తాజా మాజీ కౌన్సిలర్లు బొబ్బారి రజిత గౌడ్, బాలేష్, సిద్దిపేట ప్రముఖ వ్యాపారవేత్త గజవాడ మనోహర్, హైదరాబాద్ ప్రముఖ వ్యాపారవేత్త చెకిలం రమేష్ దంపతులు , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి దంపతులు , కాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రామ్ రెడ్డి , యాదగిరిగుట్ట తాజా మాజీ ఎంపీపీ చీర్ల శ్రీశైలం , యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకుడు భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, హైదరాబాద్ ప్రముఖ ఆయిల్ వ్యాపారవేత్త నాగులూరి సుజాత అశోక్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్, ఫిబ్రవరి 25 :** బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడా ఐ.డి.హెచ్ కాలనీ లో కొలువైనటువంటి శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అధ్యక్షుడు ఎల్ వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామున శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహిస్తామని చెప్పారు. సాయంత్రం ఉపవాస దీక్ష విరమించే భక్తులకు పండ్ల పంపిణీ చేసి తీర్థప్రసాదాలు అందజేస్తామని తెలిపారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గంగ తెప్పకు వెళ్లిన నరసన్నపేట గ్రామస్తులు**

**శివరాత్రి ఉత్సవాలకు మల్లన్న దేవాలయం ముస్తాబు**




**తెలంగాణ సేన ఫిబ్రవరి :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్యలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది మంగళవారం ఉత్సవ కార్యక్రమాలను నరసన్నపేటలో ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి మాట్లాడుతూ, అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, శివరాత్రి ఉత్సవాలకు మల్లికార్జున స్వామి ఆలయం లో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని శివరాత్రి రోజున భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించాలని అన్నారు

## సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికుల పై సన్నగిల్లుతున్న ఆశలు

**బురదలో చిక్కుకొని చనిపోయినట్లు తెలుస్తోంది?**

**టన్నేల్ వద్దకు చేరుకున్న బట్టి విక్రమార్క**

**ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి**






**తెలంగాణ సేన ఫిబ్రవరి :** శనివారం ఉదయం 8:30 కు నాగర్ కర్నూల్ శ్రీశైలం ఎడమ కాలువ టర్నింగ్ మిషన్ ఆన్ చేసే సమయంలో పెద్ద పెద్ద శబ్దాలు వచ్చి మూడు మీటర్ల పై కప్పు కూలడంతో అప్పటికే 50 మంది కార్మికులు సొరంగం మార్గంలోకి వెళ్లారు,. ఈ ప్రమాదాన్ని పసిగట్టిన 42 మంది కార్మికులు ప్రాణాలతో బయటపడ్డారు. మరో 8 మంది కార్మికులు సొరంగంలోనే చిక్కుకున్నారు. వారిని ప్రాణాలతో బయటకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తుల కృషి చేస్తుంది. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది పై సన్న గిల్లుతున్న ఆశలు. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు నాలుగు రోజుల నుంచి సొరంగంలోనే చిక్కుకున్నారు. వీరు బురదలో చిక్కుకొని మృతి చెందినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ చిక్కుకున్న వారి జాడ కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు చేపడుతున్నారు. ముందుకెళ్లేందుకు ప్రధానంగా అడ్డంకగా మారిన బురద, నీరు . ముందుకు వెళ్లేందుకు అన్ని వైపులా నుంచి అన్వేషణ కొనసాగుతుంది.ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను దగ్గరుండీ పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి పలుమార్లు మాట్లాడుతూ పరిస్థితిని తెలుసుకుంటున్నారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు నాలుగు రోజులుగా నిర్విరామంగా కొనసాగిన సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గ, జూపల్లి కృష్ణారావు , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క దగ్గరుండీ పర్యవేక్షించారు. సహాయక చర్యల్లో ఇండియన్ ఆర్మీతో పాటు ఇండియన్ నేవీ కూడా రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఏజెన్సీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని, ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదలొద్దని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. సొరంగంలో వస్తున్న నీరు సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని, నిరంతరం నీటిని బయటకు తోడేయటంతో పాటు సొరంగంలోనికి ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు. టన్నెల్లో కూలిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదం జరిగిన చోటికి చేరుకునే ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో దేశంలోనే మొట్టమొదటి లైఫ్,సైన్సెస్ పాలసీ తీసుకువస్తాం

**ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వెల్లడి.**



**తెలంగాణ సేన ఫిబ్రవరి :** తెలంగాణలో దేశంలోనే మొట్టమొదటి "లైఫ్ సైన్సెస్ పాలసీ"ని తీసుకురానున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో దేశ విదేశాల పెట్టుబడులకు సులభతరమైన పారిశ్రామిక విధానం, అవసరమైన మౌలిక సదుపాయలు కల్పన, అందుకు అనుగుణమైన పాలసీ, తగిన సహకారాన్ని అందించడంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుందని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ప్రతిష్టాత్మకమైన 'బయో ఆసియా -2025' రెండు రోజుల సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మకమైన సదస్సుకు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశీయ సంస్థలతో పాటు ఆ రంగంలో నిపుణులు, నిష్ణాతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "బయో ఆసియా సదస్సు హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మార్చింది. ఫార్మా, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లగా హైదరాబాద్ ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. బయో సైన్సెస్‌లో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న దార్శకనితతో ప్రభుత్వం ముందునుంచి పనిచేస్తోంది. జినోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. హెల్త్‌కేర్ రంగం భవిష్యత్తును నిర్ధేశించడంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఆసియా దేశవిదేశాలను ఆకర్షిస్తోంది. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాం. నిన్ననే ఆమ్‌జెన్ కంపెనీ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. ప్రభుత్వ సహకారానికి ఇది నిదర్శనం.జర్మనీ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదికపై మరో 4 బహుళజాతి కంపెనీలను తెలంగాణ పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. గతేడాది %ూ×% హెల్త్‌కేర్ సదస్సును కూడా విజయవంతంగా నిర్వహించాం.దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. అలాగే, గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ. 40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150 పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా, ఫార్మా క్లస్టర్స్ అభివృద్ధి చేస్తున్నాం. తద్వారా 5 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి.వచ్చే పదేళ్లలో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే కాకుండా చైనా ప్లస్ వన్ ఆలోచనలకు సరైన ప్రత్యామ్నాయ కేంద్రంగా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం. నెట్ జీరో సిటీ కింద అనేక లక్ష్యాలను నిర్దేశించాం. దేశ విదేశాల నుంచి బయో ఆసియా సదస్సుకు హాజరైన ప్రతినిధులందరికీ అభినందనలు. మీరంతా పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా అవకాశాలను ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాం". అని ముఖ్యమంత్రి సదస్సును ఉద్దేశించి వివరించారు. ఈ వేదికగా జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025 ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు. ప్రారంభ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు , క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన పార్తీశ్వర స్వామి ఆలయం



సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని పురాతన ఆలయం శ్రీ పార్థీశ్వర ఆలయం శివరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది, మంగళవారం సీనియర్ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ పురాతన ఆలయం పుట్టు లింగం కొలువైన శ్రీ పార్థీశ్వర స్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తుల కోరిన కోర్కెలు నెరవేరే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పార్థీశ్వర స్వామి ఆలయం, ఎంతో మహిమాన్వితం గలదని, పుట్టు లింగం స్వయంభుగా వెలసిన స్వామి వారు ప్రతి సంవత్సరం చింతాకంతా పెరుగుతూ ఉందని, పవిత్రమైన ఆలయాన్ని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని భక్తులకు సూచించారు.

## మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ



**మహబుబాబాద్ నెల్లికుదురు మండలం తెలంగాణ సేన ఫిబ్రవరి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెల్లికుదురు, తొర్రూరు ఇమేజింగ్ స్కానింగ్, అమ్మ మల్టీస్పెషాలిటీ తొర్రూరు స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే, మూడు నాలుగు చెకప్లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడే లాగా చూడాలని అన్నారు.స్కానింగ్ సెంటర్ తనిఖీలో భాగంగా మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లలో ధరల పట్టిక తెలుగులో బోర్డు రాయించాలని, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలను ఇంటి పేరుతో యుక్తంగా రాయాలని, మొదటి కాన్పు, రెండవ కాన్పు, ఆడ, మగ మరియు వయస్సు, ఎఫ్ ఫామ్ లో రాయాలని, ఎఫ్ ఫామ్‌లు ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్య బోధకులు కె.వి.రాజు, ఎల్‌డి కంప్యూటర్ అరుణ్ కుమార్ పాల్గొంటున్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఫిబ్రవరి :** మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు,పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను,నియమించడం జరిగిందనీ,జిల్లాలో (4189) మంది బారులు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు,అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన ఫిబ్రవరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచరాం లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ ముగింపు వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించి పదహారు పండుగ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి, దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ముక్కోటి దేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు అలాగే అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయం ఖాయం - బండారు శ్రీకాంత్ రావు





**తెలంగాణ సేన ఫిబ్రవరి :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు, కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోహన్ అన్న గారి రాజు,గోపాల్ రావు,మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని, ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం



**అందోల్, తెలంగాణ సేన న్యూస్ :** రేగోడ్ మండలం సిందోల్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యారులకు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఇఓగా నిఖిత్, హెచ్.ఎం గా అనుశ్రీ, పి.ఈ.టి గా దత్తు మరియు ఉపాధ్యాయులుగా సర్వర్, జేబా, ఫాతిమా, కృష్ణవేణి, హారిక, పూజ, నిత్యమానశ్రీ లు ఉన్నారు. వీరందరూ విద్యార్థులకు భోధన చెప్పే విధానాన్ని ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. వారు చెప్పిన విధానాన్ని పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.

## శివరాత్రికి ముస్తాబైన అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం



**తెలంగాణ సేన ఫిబ్రవరి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం శివరాత్రి వేడుకలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు విద్యుత్ దీపాల వెలుగులో దీదీప్యమానంగా వెలుగుతోంది మంగళవారం ఆలయ పూజారి నిరంజన్ శర్మ, ఆలయ అధ్యక్షులు జగ్గయ్య గారి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ శివపార్వతుల అనుగ్రహంతో అందరూ బాగుండాలని శివరాత్రి రోజున శివుడికి అభిషేకం చేస్తే పుణ్యం లభిస్తుందని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని శివరాత్రి రోజున అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

## స్త్రీ శరీరాలను తినే ఆదివాసులు తినకుండా మిగిలిపోయే అవయవం



చనిపోయిన తమ బంధువుల మృతదేహాలను తినే అలవాటు ఉన్న ఓ తెగ గురించి ఆసక్తికరమైన సమాచారం వెల్లడైంది. పండ్ల చెట్ల మధ్య ఒక వ్యాధి వ్యాపిస్తుంది. 1950వ దశకంలో, పాపువా న్యూ గినియాలోని ఒకపా ప్రాంతంలో నివసిస్తున్న ఫోర్ గిరిజన మహిళల్లో నాడీ వ్యవస్థ వ్యాధి కురు విస్తృతంగా వ్యాపించింది. ఈ వ్యాధిపై అధ్యయనం చేసేందుకు వెళ్లిన షిర్లీ లిండెన్‌బామ్ అనే పరిశోధకుడు.. చనిపోయిన వారి మృతదేహాలను ఏం చేశారని గిరిజనులను అడిగారు. దానికి వారు చనిపోయిన వారి మృతదేహాలను మేమే తింటామని చెప్పారు. చనిపోయిన వారి స్త్రీ బంధువుల మృతదేహాలను తినడం ముందరి గిరిజన స్త్రీలలో చనిపోయినవారిని గౌరవించే చర్యగా పరిగణించబడుతుంది. మగవాళ్ళు మనుషులను తినరు! ఈ ఫోర్ మహిళలు గాల్ బ్లాడర్ మినహా మిగిలిన అన్ని అవయవాలను తింటారు. పిత్తాశయం చాలా చేదుగా ఉంటుంది కాబట్టి, వారు దానిని వదిలివేస్తారు. ఈ విధంగా, పరిశోధకుడు షిర్లీ లిండెన్‌బామ్, కురు అనే నాడీ వ్యవస్థ వ్యాధి, చనిపోయినవారిలో కొంతమంది సోకిన మెదడులను తినడం ద్వారా ఫోర్ ప్రజలకు వ్యాపిస్తుందని కనుగొన్నారు. కానీ తోటి మనుషులను తినే ఈ ఆనవాయితీకి 1960ల్లోనే స్వస్తి పలకడం గమనార్హం.

## భూమి లోపల బయటపడ్డ 4 వేల ఏళ్ల నాటి రహస్యం...!


గ్రీస్‌లోని ఓ దీవిలో విమానాశ్రయానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పునాది కోసం భూమిని తవ్వగా, భూగర్భంలో ఉన్న వింత నిర్మాణాన్ని చూసి ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఈ కట్టడాన్ని పరిశోధించగా అది 4వేల సంవత్సరాల నాటి కట్టడమని తేలింది. ఇది ప్రాచీన గ్రీకు నాగరికత రహస్యాలను ఛేదిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నప్పటికీ, అది దేనికి వినియో గించారనే దానిపై వారు అయో మయంలో ఉన్నారు. జెయింట్ వీల్ లాగా కనిపించే ఈ నిర్మాణం క్రీస్తుపూర్వం 1700,2000,మధ్య ఉపయోగించబడిన మినోవాన్ నాగరికత నాటిదని పరిశోధకులు భావిస్తున్నారు. ఎందుకంటే క్రీట్‌లోని స్మారక రాజభవనం కూడా



అదే కాలంలో నిర్మించబడింది. అందువల్ల, మినోవాన్ నాగరికతతో సంబంధం ఉన్న గతంలో కనుగొనబడిన నిర్మాణాల మాదిరిగానే ఈ నిర్మాణం యొక్క పనితీరు ఏమిటో శాస్త్రవేత్తలు పరిశోధన కొనసాగిస్తున్నారు. పెద్ద చక్రంలా కనిపించే ఈ నిర్మాణం మొత్తం 19,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. గ్రీక్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రకారం, నిర్మాణం 157 అడుగుల వ్యాసం మరియు మినోవాన్ సమాధులను పోలి ఉంటుంది. ఎందుకంటే ఇటీవల కనుగొనబడిన ఈ నిర్మాణం దగ్గర పురాతన జంతువుల ఎముకలు మరియు అవశేషాలు కనుగొనబడ్డాయి. అందువల్ల, పురాతన కాలంలో ఈ ప్రదేశంలో వివిధ ఆచారాలు నిర్వహించబడతాయని నమ్ముతారు. అందువల్ల ప్రస్తుతం పురావస్తు శాఖ అధికారులు పరిశోధనలు ప్రారంభించడంతో విమానాశ్రయం పనులు నిలిచిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు.

## రోబో' ఆత్మహత్య.. యావత్ ప్రపంచం నివ్వెరపోయే న్యూస్

హైదరాబాద్ : జీవితంలో కష్టాలను ఎదుర్కోలేక కొందరు మనుషులు ఆత్మహత్య హత్యలు చేసు



కుంటారని తెలుసు.. కానీ మర మనిషి 'ఆత్మహత్య' చేసుకోవడం గురించి మీరెప్పుడైనా విన్నారా? ఇదేం విచిత్రం అని ఆశ్చర్యపోతున్నారా? మీరే కాదు.. యావత్ ప్రపంచమే నివ్వెరపోతోంది. ప్రపంచంలోనే తొలిసారిగా దక్షిణ కొరియాలో ఒక రోబో ఇటీవల 'ఆత్మహత్య' చేసుకుంది. గుమీ నగరంలోని సిటీ హాల్ ఆఫీసులో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక రోబో ఉద్దేశ పూర్వకంగానే రెండు మీటర్ల పొడవున్న మెట్ల మీద నుంచి దూకింది. ఏమాత్రం కదలికలు లేని స్థితిలో దాన్ని గుర్తించారు. తనను తాను అంతం చేసుకొనే ముందు రోబో విచిత్రంగా ప్రవర్తించిందని.. ఒకేచోట అదేపనిగా గుండ్రంగా తిరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అధిక పనిభారం లేదా యంత్రంలో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగి ఉండొచ్చని నిపుణులు అను మానిస్తున్నారు. ఈ ఘటనను దేశంలోనే తొలి రోబో ఆత్మహత్యగా స్థానిక మీడియాతోపాటు నెటిజన్లు అభివర్ణిస్తున్నారు. అయితే ఈ ఘటనను 'ఆత్మహత్య'గా పేర్కొనడం నమ్మశక్యంగా అనిపించడం లేదు. ఎందుకంటే.. రోబోలు భావోద్వేగాలకు గురయ్యే లేదా తనను తాను అంతం చేసుకొనే సామర్థ్యం ఉండనందున ఇది ఎలా జరిగి ఉండొచ్చన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రోబో కదలికలకు దోహదపడే నేవిగేషన్ లో లోపాలు, సెన్సార్ల వైఫల్యం, ప్రోగ్రామింగ్ లో బగ్ వల్ల రోబో ఇలా విచిత్రంగా ప్రవర్తించి ఉండొచ్చన్న చర్చ నడుస్తోంది.

## డీఎడ్ అభ్యర్థులకే ఎస్జీటీ పోస్టులు

**నోటిఫికేషన్ జారీ.. ఆగస్టు 5 నుంచి 20 వరకు పరీక్షలు.. 30న ఫలితాలు**

అమరావతి: సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను డీఈడీ అభ్యర్థులకే ఇవ్వాలని ప్రభుత్వం



నిర్ణయించింది. సోమవారం జారీచేసిన టెట్ నోటిఫికేషన్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గత ప్రభుత్వం ఎస్జీటీ పోస్టులకు అర్హత విషయంలో పదే పదే నిర్ణయాన్ని మార్చుకుంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బీఈడీ చదివిన వారు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. ఈనెల 3 నుంచి 16 వరకు ఫీజు చెల్లించే గడువుగా పేర్కొంది. 4 నుంచి 17లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని, 16 నుంచి ఆర్‌లైన్‌లో మాక్ టెస్ట్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. 25 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షలు ఆగస్టు 5 నుంచి 20వ తేదీ వరకు రోజూ రెండు సెషన్లలో జరుగుతాయని పేర్కొంది. ఒక్కో కేటగిరీ పరీక్షలు ముగిసిన తర్వాత 10 నుంచి ప్రాథమిక కీ విడుదలవుతుందని, 11 నుంచి 21 వరకు అభ్యర్థులు అభ్యంతరాలు తెలపవచ్చని వివరించింది. 25న తుది కీ విడుదల చేసి, 30న ఫలితాలు విడుదల చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. తాజా నిర్ణయం ప్రకారం ఎస్జీటీ పోస్టులకు పరీక్షలు జరిగే పేపర్-1ఏకు డీఈడీ అర్హత కలిగినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# భూభ్రమణంలో మార్పులా..

భూమి నాలుగు పొరలను కలిగి ఉంటుంది. వాటిలో ఇన్నర్ కోర్ (లోపలి పొర) ఘన రూపంలో ఉండి ఇనుము, నికెల్ మూలకాలతో ఏర్పడింది. ఇది భూమికి కేంద్రభాగమని చెప్పవచ్చు. 2010లో ఈ కోర్ భ్రమణం తగ్గుతుందని గమనించారు శాస్త్రవేత్తలు. భూమి ఉపరితలంతో పోలిస్తే, లోపలిపొర భ్రమణం క్రమేపీ మందగిస్తున్నట్లు ఇటీవల పరిశోధనల నివేదిక శాస్త్రవేత్తలు. 'ఇది స్పష్టమైన రుజువు' అంటున్నారు ఎర్త్ సైన్సెస్ ప్రొఫెసర్ మిస్టర్ విడేల్. ఈయన యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా డోర్న్‌సైఫ్ కాలేజ్ ఆఫ్ లెటర్స్, ఆర్ట్స్ అండ్ సైన్సెస్ డీన్ కూడా. భూమి అనేది డైనమిక్ గ్రహం. ఇది ఉనికిలోకి వచ్చినప్పటి నుండి నిరంతరం మార్పులకు లోనవుతూనే ఉంది. భూమి లోపల శక్తివంతమైన ఉష్ణప్రసరణ కణాలుంటాయి. వీటి చలనంలోని హెచ్చుతగ్గుల వలనే భూకంపాలు రావడం, అగ్నిపర్వతాలు పేలి పర్వత శ్రేణులు ఏర్పడటం సంభవిస్తున్నాయి. మన చుట్టూ ఉండే గాలి (వాతావరణం), నీరు (జలాశయాలు), భూమి, జీవులు.. భూవ్యవస్థ కింది ఉపవ్యవస్థలు. ఇవన్నీ పరస్పర సంబంధాన్ని కలిగి ఉంటాయి.



### లోపలి కోర్....

భూమి లోపలిపొర భూఉపరితలం నుండి 4,800 కిలోమీటర్లు లోపలికి ఉంటుంది. ఇది దాదాపు చంద్రుని పరిమాణంలో ఉంటుంది. అంటే భూమి కంటె ఒకశాతం కన్నా తక్కువ పరిమాణం. అయినా మొత్తం అయస్కాంత క్షేత్ర శక్తిలో పది శాతం ఈ ఇన్నర్‌కోర్‌నే ఆవరించి ఉంటుంది. ఈ అయస్కాంత క్షేత్రమే జీవి మనుగడకు కీలకం. లోపలి కోర్ వెలుపలి భాగంమాత్రం ఇనుము, నికెల్ పదార్ధంతో ఉంటుంది. ఇది 2,200 కిమీ మందం, అధిక ఉష్ణోగ్రతను కలిగిన కణ నిర్మితం. ఈ కణాల కదలిక అయస్కాంత క్షేత్రాన్ని సృష్టిస్తుంది. అయస్కాంత క్షేత్రం భూమి వాతావరణం చుట్టూ విస్తరించి ఉంటుంది. ఈ క్షేత్రం కింద ఉండే ద్రవ ప్రవాహం భూ భ్రమణాన్ని సమన్వయ పరుస్తుంది. భూమి లోపలి పొరల నుండి ఉపరితలానికి పయనించే అయస్కాంత తరంగాలు అంతరిక్ష వికిరణానికి లోనుకాకుండా భూమిని రక్షిస్తాయి.

భూమి లోపలి కోర్, భూ ఉపరితలం కంటే చాలా నెమ్మదిగా తిరుగుతున్నట్లు ఇటీవల అధ్యయనంలో శాస్త్రవేత్తలు గుర్తించారు. లోపలికోర్ భ్రమణవేగం తగ్గటం 2010 నుంచి ప్రారంభమైందని.. 1991-2023 సంవత్సరాల మధ్య దక్షిణ అట్లాంటిక్‌లోని దక్షిణ శాండ్‌విచ్ దీవుల్లో జరిగిన అధ్యయనంలో ఈ విషయం రుజువైందంటారు జాన్ విడేల్, అతని బృందం.

ఆయా పునరావృత భూకంపాల నుండి 121 రీడింగ్ నమూనాలను సేకరించారు. అంతేకాక 1971-1974 మధ్య నిర్వహించిన సోవియట్ అణు పరీక్షల డేటా, ఫ్రెంచ్, అమెరికన్ అణు పరీక్షల డేటాలను కూడా ఈ అధ్యయనంలో పరీక్షించారు. ఈ మార్పును భూకంపాలు, అణు పరీక్షల ద్వారా ఉత్పన్నమయ్యే భూకంప తరంగాలపై అధ్యయనాలు జరిపి నిర్ధారించారు.

### ఇలా నమ్మాల్సివచ్చింది..

'ఈ మార్పును సూచించే సీస్మోగ్రామ్ (భూమి కదలికలను రికార్డుచేసి చూపించే పరికరం)ను మొదటిసారి చూసినప్పుడు మేము స్టన్ అయ్యాం. దానిపై అనేక పరీక్షలు జరిపినప్పటికీ అదే నమూనాను పదేపదే సూచించడం.. 'ఇదే స్పష్టమైన నిర్ధారణగా నమ్మాం' అంటారు ప్రొఫెసర్ విడేల్. అంతర్గత కోర్ భ్రమణం 2009లో దాదాపుగా ఆగిపోయి, తర్వాత వ్యతిరేక దిశలో తిరగటం ప్రారంభించిందని చైనాలో పెకింగ్ యూనివర్శిటీకి చెందిన జియాడాంగ్ సాంగ్, యి యాంగ్‌ల నివేదిక. 'భూమి యొక్క ఉపరితలానికి సంబంధించి, లోపలి కోర్ ఒక స్వింగ్ లాగా ముందుకు వెనుకకు తిరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

### ఈ పరిస్థితుల వలన...

పగలు, రాత్రుల నిడివి ఒక్కొక్కటి ఆరు నెలల వరకు పెరుగుతుంది. వాతావరణంలో అనేక మార్పులు వస్తాయి. గాలి, సముద్ర ప్రవాహాలు భూ భ్రమణం మీదే ఆధారపడి ఉంటాయి. భూ అయస్కాంత క్షేత్రంలో మార్పులు.సంభవిస్తాయి. భూమి గురుత్వా కర్షణ శక్తి తగ్గటం.. రోజుకు 24 గంటల కాలగమనంలో మార్పు రావటం.. ఈ రెండింటిపై లోపలిపొర భ్రమణ వేగంలో వచ్చిన ఈమార్పు గణనీయమైన ప్రభావం చూపుతుందంటున్నారు పరిశోధకులు.


## తక్కువ ధరలో 5జీ ఫోన్ ...
## అయితే దీనిపై ఓ లుక్కేయాల్సిందే..!




ప్రస్తుతం 5జీ స్మార్ట్‌ఫోన్‌లకు డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా 5జీ సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో చాలా మంది 5జీ ఫోన్‌లను షిఫ్ట్ అవుతున్నారు. కంపెనీలు సైతం మార్కెట్లోకి 5జీ ఫోన్‌లను పెద్ద ఎత్తున తీసుకొస్తున్నాయి. అయితే మొదట్లో భారీగా ఉన్న 5జీ ఫోన్‌ల ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. మరీ ముఖ్యంగా రూ. 10వేల బడ్జెట్‌లోనే 5జీ ఫోన్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే తక్కువ బడ్జెట్ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ అవ్వట్లేదు కంపెనీలు. ఇందులో భాగంగానే చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ దిగ్గజం పోకో మార్కెట్లోకి బడ్జెట్ ఫోన్‌ను గతేడాది తీసుకొచ్చింది. దీనిపేరే పోకో ఎమ్6 ప్రో 5జీ. అత్యంత తక్కువ బడ్జెట్‌లో తీసుకొచ్చిన ఈ ఫోన్‌కు మంచి ఆదరణ లభించింది. మరి మీరు కూడా తక్కువ బడ్జెట్‌లో 5జీ ఫోన్ సొంతం చేసుకోవాలనుకుంటే. ఈ ఫోన్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. మరి పోకో ఎమ్6 ప్రో 5జీలో ఎలాంటి ఫీచర్లు ఉన్నాయి.? దీని ధర ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం.. పోకో ఎమ్6 ప్రో 5జీ ఫోన్ అసలు ధర రూ. 16,999గా ఉండగా అమెజాన్‌లో 41 శాతం డిస్కౌంట్‌తో రూ. 9,999కి లభిస్తోంది. దీంతో పాటు రూ. 250 కూపన్ కూడా డిస్కౌంట్ లభిస్తోంది. ఈ ఫోన్‌ను రూ. 485 ప్రారంభ ఈఎమ్ఐతో సొంతం చేసుకోవచ్చు. ఇక ఈ ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ వేరియంట్‌తో తీసుకొచ్చారు. ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టమ్‌తో ఈ ఫోన్ పనిచేస్తుంది. తక్కువ బడ్జెట్‌లో స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్‌ను అందించారు. ఇక ఈ స్మార్ట్ ఫోన్‌లో 6.79 ఇంచెస్‌తో కూడిన ఫుల్‌హెచ్‌డీం స్క్రీన్‌ను తీసుకొచ్చారు. 90 హెజ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ ఈ స్క్రీన్ సొంతం. గొరిల్లా గ్లాస్ 3 లేయర్ స్క్రీన్ ప్రొటెక్షన్‌ను అందించారు. ఓటీటీ కంటెంట్‌ను హెచ్‌డ్ క్వాలిటీలో వీక్షించే అవకాశం కల్పించారు. ఇక కెమెరా విషయానికొస్తే 50 మెగాపిక్సెల్స్‌తో కూడిన రెయిర్ కెమెరాను అందించారు. అలాగే 8 మెగాపిక్సెల్స్ హెూల్ పంచ్ కట్‌అవుట్‌తో కూడిన ఫ్రంట్ కెమెరాను అందించారు.

## పెరిగిన రీఛార్జ్ ధరలు..!

జియో తన రీఛార్జ్ ధరలను అమాంతం పెంచేసింది. దీంతో ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా నెట్వర్క్ లు కూడా రీఛార్జ్ ప్లాన్ ధరలను పెంచేశాయి. దీంతో యూజర్లు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. అయితే మీకు ఇప్పుడు ఒక ఆప్షన్ ఉంది. పెరిగిన రీఛార్జ్ ధరల భారం మీ మీద పడ కూడదంటే కనుక మీరు వెంటనే ఈ పని చేయండి. జియో, ఎయిర్ టెల్ నెట్వర్క్ లు పెంచిన రీఛార్జ్ ప్లాన్స్ ని జూలై 3 నుంచి అమలు చేయనున్నాయి. ఇక వొడాఫోన్ ఐడియా జూన్ 4 నుంచి పెంచిన ధరలను అమలు చేయనుంది. అయితే ఈ నెట్వర్క్ సిమ్ లు వాడుతున్న వారు ఈ అధిక భారం నుంచి తప్పించుకోవచ్చు. ఎలా అంటే? ఉదాహరణకు మీరు జియో సిమ్ వాడుతున్నట్లైతే కనుక మీరు ఉన్న ప్లాన్ ని కాకుండా ఏడాది ప్లాన్ తో జూలై 3వ తేదీ లోపు రీఛార్జ్ చేయించుకోండి. అప్పుడు మీకు ఇప్పుడున్న ధరకే ఏడాది మొత్తం వర్తిస్తుంది. మీ పాత ప్లాన్ 28 రోజులకు రూ. 239 అయితే మీరు 13 నెలలు రీఛార్జ్ చేయించాల్సి ఉంటుంది.





అప్పుడు 13 నెలలకు రూ. 3,107 రూపాయలు అవుతుంది. అదే ఏడాది పాటు రీఛార్జ్ చేయిస్తే రూ. 2,999 అవుతుంది. దీంతో మీకు రూ. 108 ఆదా అవుతుంది. ఈ 239 రూపాయల ప్లాన్ లో రోజుకు 1.5 జీబీ డేటా మాత్రమే వస్తుంటే ఏడాది ప్లాన్ లో రోజుకు 2.5 జీబీ డేటా వస్తుంది. అది కూడా 365 రోజులు వస్తుంది. ఇప్పుడే ఏడాది ప్లాన్ తో రీఛార్జ్ చేయించుకుంటే రూ. 2,999తో వదిలిపోతుంది. జూలై 3 నుంచి ఈ ప్లాన్ ధర రూ. 3,599 అయి పోతుంది. ఒకవేళ నెల ప్లాన్ వేయించుకోవాలి అని అనుకుంటే రూ. 239 రూపాయల ప్లాన్ జూలై 3 నుంచి రూ. 299 అవుతుంది. అప్పుడు 13 నెలలకు రూ. 3,887 అవుతుంది. ఇలా చూసినా గానీ మీకు నష్టమే. కాబట్టి జూలై 3వ తేదీ లోపు ఏడాది ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే కనుక ఎక్కువ డేటా వస్తుంది. పనిలో పనిగా 365 రోజులు వస్తుంది. డబ్బులు కూడా ఆదా అవుతాయి. నెల ప్లాన్ కంటే కూడా ఏడాది ప్లాన్ వేసుకుంటే గనుక మీరు ఈ ధరల పెంపు భారం నుంచి తప్పించుకోవచ్చు. వొడాఫోన్, ఎయిర్ టెల్ నెట్వర్క్ సిమ్ వాడేవారు కూడా ఇలా చేస్తే ప్రయోజనం పొందుతారు. ఒకవేళ మీ ప్లాన్ గడువు తేదీ ఇంకా అవ్వకపోతే గనుక లాభనష్టాలు భేరీజు వేసుకుని ఏడాది ప్లాన్ వేయించుకోండి.

## ఆ యాప్స్‌తో ఇక కరెంట్ బిల్లు కట్టలేరు..!

**ఆర్‌బిఐ ఆంక్షలు**

న్యూఢిల్లీ : చెల్లింపుల యాప్‌ల ద్వారా ఇకపై కరెంట్ బిల్లులను చెల్లించడానికి వీలుండదు. ఇప్పటికే క్రెడిట్ కార్డుల ద్వారా ప్రభుత్వ బిల్లు చెల్లింపులు కుదరవని చెప్పిన రిజర్వు బ్యాంక్, తాజాగా గూగుల్ పే, ఫోన్ పే, పేటియం తదితర యాప్స్ ద్వారా కూడా బిల్లులను అంగీకరించబోమని పేర్కొంది. కరెంటు బిల్లుల్ని తమ సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా గాని, ఆయా కార్యాలయాలకు వెళ్లి గాని చెల్లించాలని ఆర్‌బిఐ స్పష్టం చేసింది.




## ప్రతిరోజు రాగి జావా తాగితే ఇన్ని ప్రయోజనాలా..!



కొద్దీ సంవత్సరాలుగా అనేక మంది సాంప్రదాయ కాఫీకి బదులుగా ఆరోగ్య ప్రయోజనాల ప్రత్యామ్నా యంగా రాగి జావా బాగా ప్రజాదరణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, రాగి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన డ్రింక్ గా మారుతుంది. రాగి జావా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో ఓ సారి చూద్దాం.

### యాంటీ ఆక్సిడెంట్ గుణాలు......

రాగి జావాలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి అస్థిర అణువులు. ఇవి కణాలకు నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్ధాప్యంతో సహా వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ కణాలను దెబ్బతినకుండా రక్షించుకోవచ్చు. దాంతో మనం దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్స్...

వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. కానీ., దీర్ఘకాలిక వాపు ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దారితీస్తుంది. రాగి జావాలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్స హించడానికి ఎంతగానో సహాయపడతాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా.. మీరు తాపజనక పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.


### మెదడు పనితీరు మెరుగుపడింది...

రాగి జావాలోని కెఫిన్ కంటెంట్ జ్ఞాపకశక్తి, దృష్టి, మానసిక స్థితితో సహా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కెఫిన్ ఒక ఉద్దీపనకారిగా పనిచేస్తుంది. ఇది అప్రమత్తత, ఏకాగ్రతను పెంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడం,ఉత్పాదకతను సులభతరం చేస్తుంది. అదనంగా, రాగి జావాలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడును వయస్సు సంబంధిత క్షీణత నుండి రక్షించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. ఇది అల్జీమర్స్ వంటి న్యూరో డెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### రోగనిరోధక శక్తిని పెంచుతుంది...

రాగి ఒక ముఖ్యమైన ఆరోగ్యకరమైన ఖనిజం. ఇది రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి జావా తాగడం ద్వారా.. మీరు మీ శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి, అంటువ్యాధులు, అనారోగ్యాల నుండి మీ రక్షణను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడవచ్చు. రాగి యాంట ీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందని తేలింది. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో శక్తివంతమైన మిత్రదేశంగా మారింది. మీ దినచర్యలో రాగి జావాను చేర్చడం ద్వారా, మీరు మీ రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చు.

## బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలంటే ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి..?




లోన్ తీసుకోవడానికి సిబిల్ స్కోర్ చాలా అవసరం.. ఇది తక్కువగా ఉండే బ్యాంకులు అస్సలు లోన్ ఇవ్వవు.. ఒకవేళ ఇచ్చినా చాలా ఎక్కువ ఇంట్రస్ట్‌కు ఇస్తాయి.. అసలు బ్యాంకు నుండి రుణం పొందాలంటే ఎంత సిబిల్ ఉండాలి..? CIBIL స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది రుణం పొందాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించే ముఖ్యమైన అంశాలలో ఒకటి. మంచి క్రెడిట్ స్కోర్ అనేది ఆర్థిక స్థిరత్వానికి ప్రతిబింబం. తక్కువ %జ×దీ×ూ% స్కోర్ రుణం పొందడం కష్టతరం చేస్తుంది.


### CIBIL స్కోర్ ఎంత ఉండాలి..?

క్రెడిట్ స్కోర్ అనేది 300 నుండి 900 వరకు ఉండే సంఖ్య. రుణగ్రహీత యొక్క క్రెడిట్ చరిత్ర, క్రెడిట్ కార్డ్‌లు లేదా తిరిగి చెల్లించే సామర్థ్యం వంటి వాటి ఆధారంగా ఒక వ్యక్తి యొక్క స్కోర్ 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్‌గా పరిగణించబడుతుంది. రుణం కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఒక వ్యక్తి యొక్క క్రెడిట్ స్కోర్‌ను వారి క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి ప్రాథమికంగా తనిఖీ చేస్తాయి. ఒక వ్యక్తి తన రుణ చెల్లింపులను డిఫాల్ట్ చేస్తే, అది అతని క్రెడిట్ స్కోర్‌ను కూడా ప్రభావితం చేస్తుంది.

### మంచి క్రెడిట్ స్కోర్ అంటే ఏమిటి?

మంచి క్రెడిట్ స్కోర్ సాధారణంగా 720 మరియు 900 మధ్య ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉండటం వలన వేగంగా రుణం పొందడం సులభం అవుతుంది. క్రెడిట్ స్కోర్ 600 కంటే తక్కువ ఉంటే రుణం పొందడం కష్టమవుతుంది. 600 - 699 మధ్య సిబిల్ స్కోరు చాలా అసమానమైనది. మంచి క్రెడిట్ స్కోర్ 700 - 799 మధ్య ఉంటుంది. అధిక క్రెడిట్ స్కోర్ ఇప్పటికీ ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్ మీరు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లిస్తారనడానికి సంకేతం. క్రెడిట్ కార్డుల వాడకం క్రెడిట్ స్కోర్‌పై తీవ్రంగా ప్రభావితం చూపిస్తుంది. మీ దగ్గర క్రెడిట్ కార్డు ఉండి వాడకపోయినా, లేదా అధికంగా వాడినా మీ సిబిల్ ప్రభావితం అవుతుంది.

## టీబీ డ్యాంకు భారీగా వరద ఆయకట్ట రైతన్నలో చిగురుస్తున్న ఆశలు



కర్ణాటక రాష్ట్రం హొస్పేట వద్దఉన్న టీబీడ్యాం


జలాశయానికి భారీగా వరద నీరువచ్చి చేరుతోంది. గాజునూరు జలాశయం నుంచి విడుదలచేస్తున్న నీరంతా తుంగభద్ర జలాశయానికి చేరుతోంది. సోమవారం నాటికి 6308 క్యూసెక్కులుగా ఉన్న ఇన్ ఫ్లో మంగళవారం నాటికి11854 క్యూసెక్కులకు పెరిగిందన్నారు. ప్రస్తుత డ్యామ్ లో 1633 అడుగులకు నీటిమట్టానికి గాను1584. 15 అడుగులకు నీరు చేరింది. హెచ్ఎల్సి ఆయకట్ట రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నీరు..లీటర్ ఇన్ని లక్షలా?

నీరు లేకుండా ప్రపంచం ఉండదని అందరికి తెలిసిన విషయమే.భూమిపై ఉన్న అన్ని జీవులకు నీరు చాలా ముఖ్యమైనది. మనుగడ, పెరుగుదలకు నీరు అవసరం.మానవ శరీరం దాదాపు 60% నీటితో నిండిఉంది. శరీరంలోని జీర్ణక్రియ, పోషకాలను అన్ని భాగాలకు రవాణా చేయడంలో నీర తోడ్పడుతుంది. హైడ్రేషన్ లేకుండా మనం ఏమీ చేయలేము. మన శరీరంలో నీటి శాతం కొద్దిగా తగ్గినా మన శరీరం అలసిపోతుంది. జీవరాశులకు అతీతంగా వ్యవసాయం, ఆరోగ్యం,పరిశ్రమలకు నీరు చాలా ముఖ్యమైనది. పంటలకు నీరందించేందుకు, పశువుల పెంపకానికి నీరు అవసరం. నీటిని వివిధ పారిశ్రామిక కార్యకలాపాలకు ఉపయోగిస్తారు. అందుకే నీరు ప్రతి మనిషి ప్రాథమిక హక్కు అని చెబుతున్నప్పటికీ నీరు నేడు మార్కెట్ లో విస్తారంగా వ్యాపించి ఉంది. ఈ సందర్భంలో, ప్రపంచం లోనే అత్యంత ఖరీదైన బాటిల్ వాటర్ జపాన్‌లోని ఫిలికో జ్యువెలరీ కంపెనీ వాటర్ బాటిల్ నుండి వచ్చింది. దీని ధర $ 1,390. అంటే భారతీయ పరిభాషలో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ. 1,16,000. ఫిలికో జ్యువెలరీ కంపెనీ నీటిని వేరు చేసేది నీటి స్వచ్ఛత మాత్రమే కాదు, దాని విలాసవంతమైన ప్యాకేజింగ్ వల్ల చాలా మంది కొనుగోలు చేస్తారు. ముందుగా ఈ



నీటిని గోబీ అనే ప్రదేశంలో ఉన్న సహజ నీటి బుగ్గ నుండి తీసుకుంటారు. ఇది సీసాలో అందంగా రూపొందించిన నాణ్యమైన సీసాలలో విక్రయిస్తారు. నీటి ధర ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, చాలా మంది ఈ వాటర్ బాటిల్ విలాసానికి కొనుగోలు చేస్తారు.స్వచ్ఛమైన నీటిని పొందడం చాలా మందికి సవాలుగా మారింది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అటువంటి సంస్థల నుండి నీరు కూడా ప్రజలు వినియోగిస్తారు.



# అద్భుతం.. అర్ధనారీశ్వరం

శివుడు.. శివాని. మహేశ్వరుడు.. మహేశ్వరి. శంకరుడు.. శాంకరి. ఆయన పేరుతో పిలిస్తేనే అమ్మకు మోదం! ఆమెను తన పేరుతో పిలవడమే అయ్యకు హ్లాదం!! నామధేయాన్నే కాదు.. ఆయన సగం కాయాన్నీ ఆమెకు ధారాదత్తం చేశాడు. అర్ధనారీశ్వరుడు అయ్యాడు. ఈశ్వరుడి తనువును పంచుకోవడమే కాదు.. ఆయన మనసునూ ఎన్నోసార్లు గెలుచుకుంది ఈశ్వరి. ఈ ఇద్దరికీ ఎంతలా పొత్తు కుదిరిదంటే.. ఆమె కాళిగా కదంతొక్కితే ఆయన మహాకాలుడై నిలువరిస్తాడు. ఆయన రుద్రుడై తాండవమాడితే ఆమె రుద్రాణిగా వచ్చి లాస్యం చేస్తుంది. ఇలా ఒకరికొకరై.. ఒక్కటై.. ఈ సృష్టికి అన్నీ అయ్యారు శివపార్వతులు. వెండికొండ వేల్పు వెలుగుచూసిన పర్వదినం మహా శివరాత్రి. లింగరూపంలో ఆవిర్భవించిన జంగమయ్యకు గౌరమ్మనిచ్చి పెళ్లి చేసే శుభరాత్రీ ఇదే! కొత్తగా కొంగుముడి వేసుకుంటున్న పురాణ దంపతుల లీలల్ని స్మరించుకుందాం.. తత్వాన్ని సంగ్రహిద్దాం. శివుడి ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదంటారు. మరి ఆ ఆజ్ఞ జారీ చేయడానికి శివుడు పలకాలి. అందుకు పెదవి కదపాలి. దానికి శక్తి కావాలి. ఆ శక్తే పరమేశ్వరి.. మాత పార్వతి!! ఇంకా చెప్పాలంటే.. శివుడు స్థాణువు. పార్వతి శక్తి. అంతటా నిండిన పరబ్రహ్మలో తేజస్సు ఆమె. ఆయన కారణంగానే ఆమె శక్తి ద్యోతితమవుతుంది. ఆమె ఉండటం వల్లే ఆయన తేజస్సు ప్రస్ఫుటమవుతుంది. అలా ఆ ఇద్దరూ యుగయుగాలుగా ఒకరినొకరూ అంటిపెట్టుకొని ఉన్నారు. ఈ సృష్టికి ముందూ అంతే ఇదిగా ఉన్నారు. ఈ సమస్త జగత్తులూ అనంత విశ్వంలోకి అంతర్లీనమైనప్పుడూ అలాగే ఉంటారు. వివరంగా చెప్పాలంటే.. సతీదేవి పరమశివుణ్ని పతిదేవుడిగా స్వీకరించకముందే.. వారిద్దరూ పుణ్య దంపతులు. పార్వతిగా పరమేశ్వరుడి మనసు గెలుచుకోకముందే ఉమాదేవి కైలాసనాథుడి పట్టమహిషి. వారి సంయోగాలూ, వియోగాలూ విధి ఆడిన వింత నాటకాలు కాదు. ఆ పెన్నిధులు మనకు పంచిన దాంపత్య నిధులు.

- ఆ ఒక్కరు.. ఒక్కరు కాదు, ఇద్దరనిపించింది.
- ఇద్దరూ ఒక్కటిగా ఉన్నారనిపించింది.
- తరచి తరచి చూశాడు.
- ప్రణవాన్ని తలచి తలచి చూశాడు.
- తెలిసింది.. అర్ధనారీశ్వరం.
- సంపూర్ణ సృష్టికి ఆలంబనం.
- సగము మొగము రాజు.. సగము మొగము రాణి..
- సగము తనువు కపాలి.. మరి సగము ఒడలు కాళి..
- సృష్టికి మూలం ఈ ఇద్దరే!

**శ్రీహరి నాభి నుంచి కమలం ఉద్భవించింది. అందులోంచి బ్రహ్మ ఆవిర్భవించాడు. తన పుట్టుకకు కారణం అడిగాడు.**

'సృష్టి కార్యంపై దృష్టి సారించు' అన్నాడు పరమాత్మ. అంతా చీకటి. అంతలో ఓ కాంతి స్తంభం. దేదీప్యంగా వెలుగులీనుతున్నది. పరిశీలిస్తే ఆది లేదు. అంతం తెలియలేదు. విరించికి పరిస్థితి వివరించి చెప్పేవాళ్లు కనిపించలేదు. మనోఫలకంపై ప్రణవ నాదం నర్తించింది. ఆ మహాలింగంలో ఓ రూపం అస్పష్టంగా గోచరమైంది. తను, తనను పుట్టించినవాడు.. ఇద్దరమే ఉన్నామనుకున్నాడు అప్పటివరకు! కానీ, మరొకరు ఉన్నారని తేటతెల్లమైంది.

చెరి సగం. సమ సగం. అపురూప సమాగమం. వాగర్థాల సంయోగం. సృష్టి యాగానికి ఆరంభం. అందుకే వాళ్లు ఆదిదంపతులు. ఈ సకల చరాచర జగత్తుకు మాతాపితరులు. సృష్టికి ముందే జట్టుకట్టిన ఈ ప్రకృతీపురుషులు చూపిన లీలావిలాసాలే సతీ-పశుపతి అనురాగం, పార్వతీ-పరమేశ్వరుల అనుబంధం. యుగయుగాలుగా కొనసాగుతున్న వీరిద్దరి సంసారం%ా% నేటి ఆలుమగలకూ ఆదర్శం.

**అర్ధనారీశ్వరులకు సాగిలపడ్డాడు బ్రహ్మ! సృష్టి రచనకు అనుజ్ఞ ఇవ్వమని ప్రార్థించాడు.**

'పురుషుల సృష్టి నీవంతు! స్త్రీ శక్తి అమ్మ చూసుకుంటుంది' అన్నాడట శివుడు. అందుకే, ఈ ప్రపంచంలోని మహిళలంతా అమ్మ సృష్టే! అతివను ఆదిపరాశక్తిగా దర్శించాలన్న మన పెద్దల మాట వెనుక ఉన్న ఆంతర్యం ఇదే! ప్రతి స్త్రీ మూర్తీ జగన్మాతే అని ఆర్షధర్మం చెప్పింది అందుకే!!


**శివుడి ఆజ్ఞతో బ్రహ్మకు చేతినిండా పని దొరికింది. రుషులను సృష్టించాడు. తర్వాత ప్రజాపతుల వంతు! ఆపై మనువులు!!**

**ప్రజాపతుల్లో దక్షుడు దక్షతగలవాడు. త్రిమూర్తులకు ఇష్టుడు.**

పరమేశ్వరి అనుగ్రహం కోసం కఠోర తపస్సు చేశాడు దక్షుడు. అమ్మ ప్రత్యక్షమైంది. 'నువ్వు నా ఇంట బిడ్డగా పుట్టాల'ని కోరుతాడు. మళ్లీ తనను శివుడికే కట్టబెడతానని హామీ ఇస్తే బిడ్డగా పుడతానంటుంది శక్తి. అలాగే అంటాడు దక్షుడు. ప్రజాపతి ఇంట పరాశక్తి పాపగా పుడుతుంది. సతీదేవిగా అల్లారుముద్దుగా పెరుగుతుంది. సదాశివుడినే సదా స్మరిస్తూ ఉంటుంది. సతీదేవి పెండ్లీడుకొస్తుంది. స్వయంవరం ఏర్పాటుచేస్తాడు దక్షుడు. వరమాలతో మంటపానికి వస్తుంది అమ్మవారు. అంతటా చూస్తుంది. శివుడు కనిపించడు.




'శివుడు ఎక్కడ?' అని తండ్రిని అడుగుతుంది. 'నిన్ను ఆ బైరాగికి కట్టబెట్టడం నాకు ఇష్టం లేదు. అందుకే పిలవలేదు' అంటాడు దక్షుడు. తండ్రి అమాయకత్వానికి సతీదేవి జాలిపడుతుంది. చేతిలో ఉన్న వరమాలను లీలగా వదిలిపెడుతుంది. హారం అమ్మవారి చేతుల నుంచి జారిందో లేదో.. శివుడు ప్రత్యక్షమవుతాడు. హారాన్ని ప్రేమగా స్వీకరించి అంతర్ధానమవుతాడు. ఆయన మీద ఎంత నమ్మకం లేకపోతే.. సతీదేవి అలా హారాన్ని విడుస్తుంది. ఆమె మీద ఎంత ప్రేమ లేకపోతే.. అలా చటుక్కున వచ్చేస్తాడు. మొత్తానికి బ్రహ్మాది దేవతలు ప్రజాపతికి నచ్చజెబుతారు. తన కూతురిని శివుడికి ఇచ్చి కల్యాణం చేయడానికి దక్షుడు అంగీకరిస్తాడు. ఎప్పుడూ కలిసి ఉండే దంపతులు మరోసారి ఇలా నాటకీయంగా కలుస్తారు! కైలాస సదనంలో ఆనందం. ప్రమథ గణాల్లో పరవశం. సతీ-పశుపతి సంసారం సాఫీగా సాగిపోతుంటుంది. కారణాంతరాల వల్ల దక్షుడికి, శివుడికి దూరం పెరుగుతుంది. పరమేశ్వరుణ్ని పరిహసించడానికి నిరీశ్వర యాగం తలపెడతాడు దక్షుడు. విషయం కైలాసానికి చేరుతుంది. సతీదేవి కుమిలిపోతుంది. తండ్రికి హితవు చెప్పాలని భావిస్తుంది. యాగానికి వెళ్తానని భర్తను కోరుతుంది. వద్దంటాడు శివుడు. మాటామాటా పెరుగుతుంది. 'ఎంతైనా ఆ దక్షుడి కూతురువు కదా!' అనేస్తాడు శివుడు. తన ఇల్లాలిని ఇంకా పుట్టింటి కొమ్మగానే చూస్తున్న భర్తపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. పతికి తానేంటో చూపాలనుకుంటుంది సతి. కాళిగా మారుతుంది. ఆ ఉగ్రరూపం చూసి పారిపోవాలనుకున్న శివుణ్ని భైరవిగా, బగళాముఖిగా, ఛిన్నమస్తగా, ధూమావతిగా ఇలా దశ రూపాలు ధరించి.. పది దిక్కులకూ వెళ్లకుండా అడ్డగిస్తుంది. అమ్మ రూపాలు చూసి తొలుత భయపడతాడు శివుడు. ఆనక ఆశ్చర్యచకితుడు అవుతాడు. 'ఏమిటీ లీల%ా% ఎందుకీ గోల?' అని ప్రశ్నిస్తాడు. 'ఈ దశమహా విద్యకు ఉపాసన క్రమం నువ్వే చెప్పాలని' కోరుతుంది సతీదేవి. అలా ఆ ఆలుమగల కయ్యం అమ్మవారి దశరూపాలకూ కారణమైంది. ఉపాసకులకు వరమైంది. పరిస్థితి సద్దుమణిగిన తర్వాత సతీదేవిని భారంగానే పుట్టింటికి వెళ్లనిస్తాడు శివుడు. 'దక్షుడి కూతురు'



అన్న పేరు చెరిపేసుకోవాలన్నది దాక్షాయణి నిశ్చయం. అందుకే వెళ్లింది. శివతత్వం గొప్పదనం ఏంటో తండ్రికీ, ఆ యాగానికి వచ్చిన దేవతలందరికీ విశదీకరించి.. యాగాగ్నికి ఆహుతి అవుతుంది. సతి లేదన్న విషయం తెలిసి శివుడి మతి తప్పుతుంది. ఆమె కళేబరాన్ని భుజాన వేసుకొని కరాళ నృత్యం చేస్తాడు. చక్రి తన సుదర్శనంతో అమ్మ శరీరాన్ని ఖండిస్తాడు. ఆ శరీర భాగాలు పడిన ప్రతిచోటూ శక్తిపీఠమైంది. ఆ దివ్యక్షేత్రాలు నేటికీ భక్తుల పాలిట కొంగుబంగారమై అలరారుతున్నాయి. వారి సంయోగమే కాదు, వియోగం కూడా బిడ్డలకు వరమే! అదే ఆదిదంపతుల కరుణ!!

అమ్మ వెలసిన ప్రతిచోటా ఆయనా ఏదో రూపంలో నిలిచాడు. భ్రమరాంబ సన్నిధిలో మల్లన్నగా,



విశాలాక్షి వాకిట విశ్వనాథుడిగా ఇలా ఆమె వెంటే ఉండిపోయాడు.

సతీ వియోగంతో కైలాసాన్ని వదిలేశాడు శివుడు. శ్మశానాలు పట్టుకుని తిరగడం మొదలుపెట్టాడు. విరహంలో కూరుకుపోయాడు. విరాగిగా మారిపోయాడు. శక్తి లేదు.. ఆసక్తి రాదు. తపస్సులో మునిగి స్థాణువయ్యాడు. మరోవైపు హిమవంతుడి ఇంట పరాశక్తి పుట్టింది. మేనకాదేవి ఆలనాపాలనలో పార్వతిగా పెరిగింది. శివుణ్ని చేరుకోవడమే ఆమె లక్ష్యం. అనుకోకుండా ధ్యానశివుడికి శుశ్రూషలు చేసే అవకాశం వచ్చింది. మూడు కన్నులున్నా.. క్రీగంట కూడా ముదితను చూడడే! చిన్నబుచ్చుకుంది పార్వతి. తన ప్రాసాదానికి వెళ్లిపోయింది. దివారాత్రులూ విలపిస్తూనే ఉండిపోయింది. విషయం తెలుసుకొని వచ్చాడు నారదుడు. 'ఆయనలో సగమైన నీకు.. శివుడు అర్థమైంది ఇంతేనా తల్లీ?' అని ప్రశ్నించాడు. శంకరుణ్ని భక్తితో వశం చేసుకోవాలి కానీ, అందచందాలతో అది సాధ్యమయ్యేదేనా అని బోధిస్తాడు. కఠోర తపస్సుకు పూనుకొంటుంది పార్వతి. ఆమె భక్తి ఏపాటిదో తెలుసుకోవాలని కపట బ్రహ్మచారిగా వస్తాడు హరుడు. శివుడి గురించి లేనిపోనివన్నీ చెప్పాడు. 'ఏనుగు తోలు చుట్టుకుంటాడు, శ్మశానాల వెంట తిరుగుతాడు, కపాల హారం ధరిస్తాడు, పాములు చుట్టుకుంటాడు..' అని ఇలా నానాయాగీ చేస్తాడు మాయదారి శివుడు. అప్పటికే తపస్సుతో పరమేశ్వరుడి తత్తం సంపూర్ణంగా గుర్తెరిగిన పార్వతి అవేం పట్టించుకోదు. కైలాసనాథుడే తన నాథుడు అని చెబుతుంది. భార్యాభర్తల బంధంలో బాహ్య సౌందర్యం ప్రధానం కాదు, అంతర్ సౌందర్యం, వ్యక్తిత్వమే ముఖ్యమని శివపార్వతులు జంటగా చూపించిన లీల ఇది. పార్వతిని చేపట్టడానికి శివుడు అంగీకరించాడని హిమవంతుడు పొంగిపోతాడు. దేవాదిదేవుడు తమ ఇంటికి అల్లుడు అవుతున్నాడని మేనకాదేవి సంతసిస్తుంది. పెళ్లి రాయబారానికి సప్తరుషులు వస్తారు. శివలీలల్ని ప్రస్తుతిస్తారు. శివపార్వతుల కల్యాణానికి ముహూర్తం నిర్ణయమైంది. ఎప్పుడూ కరి చర్మం చుట్టుకునే శివయ్య పెళ్లినాడు పట్టుపుట్టం కట్టుకున్నాడు. జడలు కట్టిన కేశాలను సంస్కరించుకున్నాడు. తన ఒంటికి చుట్టుకున్న నాగులను వదిలిపెట్టి కంకణాలు ధరించాడు. ప్రమథ గణాలనూ పద్ధతిగా తయారవ్వమని ఆదేశించాడు. ముక్కోటి దేవతలు తోడుగా ఆడపిల్ల ఇంటికి తరలివెళ్లాడు! ఇంతమంది ఎంతో గొప్పగా చెప్పిన శివుణ్ని చూడాలని మేనకాదేవి ఆరాటపడుతుంది. అదేమాట నారదుడిని కోరుతుంది. దానిదేముంది అని రాజప్రాసాదం పైకి వెళ్లారిద్దరూ. దేవతలంతా ఆనందపరవశులై తరలి వస్తున్నారు. అందులో నలకుబేరుణ్ని చూసి 'ఆయనేనా శివుడు' అంది మేనకాదేవి. 'అతను కుబేరుడి కొడుకు.. ఇతగాడి అందం ఆ మహనీయుడి కాలిగోటికి సరిపోదు' అన్నాడు నారదుడు. పొంగిపోయింది మేనకాదేవి. ఇంద్రుణ్ని చూసి ఈయనేనా అని అడిగింది. 'ఈయనకు కోట్ల రెట్ల అందం ఆయనది' అన్నాడు నారదుడు. అంతలోనే 'అల్లదిగో శివుడు' అన్నాడు. కాబోయే అత్తగారి ఆరాటం అర్థమైంది శివుడికి. ఒక్కసారిగా తన రూపురేఖల్ని వికారంగా మార్చేసుకున్నాడు. తన గణాలనూ అలాగే మారమన్నాడు. ఆయనగారి రూపం చూసి కుదేలైంది మేనకాదేవి. నారదుణ్ని తూర్పారబట్టింది. సప్తరుషులనూ పిలిచి 'నా పిల్ల గొంతుకోశారు మీరంతా' అని వగచింది. బ్రహ్మ చెప్పినా వినలేదామె. పార్వతీదేవి వచ్చి శివతత్వం గొప్పదనం చెప్పినా పట్టించుకోలేదు సరికదా! కూతురుకు చీవాట్లు పెట్టి.. కొట్టినంత పనిచేసింది. చివరికి నారాయణుడు వచ్చి శంకరుడు లోక వశంకరుడు అని చెబితే కాస్త స్థిమితపడింది. ఇంతలో నారదుడు వెళ్లి.. 'ఏమిటీ పంచముఖాలు%ా% ఎందుకీ వికార అవతారం' అని శివుణ్ని ప్రశ్నించాడు. 'అత్తగారికి నా తత్తం ఎరుక చేయడానికి' అని ముసిముసిగా నవ్వాడు. 'ఇదేం ఆనందం స్వామీ! మళ్లీ ముస్తాబై రండి' అనగానే.. సమ్మోహన రూపం దాల్చి పెళ్లింట అడుగుపెట్టాడు శివుడు. అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం జరిగింది. పురుషుడి స్పర్శతో ప్రకృతి పరవశించింది. ప్రకృతి ఒడిలో పురుషుడు పులకాంకితుడయ్యాడు. ఆ తల్లికి తన శరీరంలో సగమిచ్చి మళ్లీ విడిపోకుండా ముడివేశాడు శివుడు. తనువులో సగమే ఆక్రమించినా.. మనసునంతా నిండిపోయిందామె. బాహ్య దృష్టిలో అర్ధనారీశ్వరం. ఆంతర్యం గ్రహిస్తే.. ఇద్దరూ ఒక్కటే! భార్యాభర్తలు వేరు కాదని శివుడు చెప్పిన సత్యం.. అతి సుందరం. అభిప్రాయభేదాలు వచ్చినా అలకలు పూనినా.. ఆగ్రహాలకు గురైనా.. కుంగుబాటుకు లోనైనా.. ఒకరికొకరు సర్దిచెప్పుకొని ముందుకు సాగిపోవడమే దాంపత్య రహస్యం. ఆది దంపతులు మనకు అందించిన సందేశం. ఈ ఇరువురూ ఇలా విడిపోవడం దేనికి? మళ్లీ కలవడం దేనికి? అదే సృష్టి రహస్యం. దక్ష పుత్రికగా ఉండొద్దనుకుంది అమ్మ. అందుకే శరీరాన్ని త్యజించింది. మళ్లీ ఇద్దరూ కలిస్తేనే కుమార సంభవం సంభవమవుతుంది. అది సాధ్యమైతేనే తారకాసుర సంహారం జరుగుతుంది. అందుకే పార్వతిగా పుట్టింది అమ్మ. పరమేశ్వరుణ్నిచేపట్టింది. వాగర్థాలు మళ్లీ ఒక్కటయ్యాయి. జగత్తుకు అమ్మానాన్నల అండ దొరికింది. ఈ శివరాత్రి సందర్భంగా మనువాడుతున్న గౌరీశంకరులు.. మునుపటి ముచ్చట్లు నెమరువేసుకుంటూ మురిసిపోతుంటారేమో! ఒకరినొకరు మళ్లీ మచ్చిక చేసుకుంటారేమో!! వారి కాపురాన్ని ఆదర్శంగా తీసుకొని ఆదిదంపతులు అభిమానించే జంటగా

**మారడమే మనం వారికి చెల్లించే మొక్కు.**

**ఎంత నమ్మకమో..**

'ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంది' అన్న మాట తొలిగా రుజువైంది పార్వతీపరమేశ్వరుల విషయంలోనే కావొచ్చు. దేవదానవులు క్షీరసాగరాన్ని మథించినప్పుడు మొదట హాలహలం ఉద్భవించింది. పొగలు చిమ్ముతూ, నిప్పులు కక్కుతూ ప్రపంచాన్ని ముంచేస్తున్న గరళాన్ని చూసి అందరూ 'హరహరా' అంటూ మొరపెట్టుకున్నారు. శివుడు ఆ విషాన్నంతా నేరేడు పండంత పరిమాణం చేసి చేతిలోకి తీసుకున్నాడట. అప్పుడు పార్వతితో 'మింగేయమంటావా?' అని అనుమతి కోరాడట. 'ఏం ఫర్వాలేదు కానీ' అందట అమ్మవారు. శివుడు ఆ విషాన్ని గుటుక్కున మింగి కంఠంలోనే భరించాడు. గౌరీదేవి మాంగళ్యంపై ఆయనకున్న నమ్మకం అది. మంగళకరుడైన శివుడిపై ఆమెకున్న విశ్వాసం అది. అంతేకాదు, ఏదైనా పని చేసేముందు జీవిత భాగస్వామికి ఒక మాట చెప్పడం ధర్మమని ఈ సందర్భం మనకు విశదపరుస్తుంది.

**అది నేనే..**

ఒకసారి ఇంద్రాది దేవతలు శివుణ్ని స్తుతిస్తూ 'స్వామీ! పుట్టుకకు కారణమైన మన్మథుణ్ని నువ్వు మట్టుపెట్టావు. మరణానికి కారణమైన యముణ్ని తుదముట్టించావు. జననమరణ చక్రం నుంచి జీవుణ్ని బయటపడేసి%ా% మోక్షం ప్రసాదించే దేవుడివి నువ్వే' అని కీర్తించారట. పక్కనే ఉన్న పార్వతి.. 'అందులో నా వాటా కూడా ఉంది' అన్నదట. అర్థం కాలేదట దేవతలకు. 'మన్మథుణ్ని భస్మం చేసిన త్రినేత్రం శివుడి ఫాలభాగంలో కదా ఉంది. సగం ఆయన వైపు ఉంటే.. సగం నా వైపు ఉందిగా!' అన్నదట. ఔనన్నట్టు తలూపారట దేవతలు. 'యముణ్ని తాడనం చేసిన ఎడమ పాదం.. నాదేగా! ఆయన శరీరంలో ఎడమ భాగంలో ఉన్నది నేనేగా' అన్నదట అమ్మవారు. సృష్టి, స్థితి, లయ, తిరోధానం, అనుగ్రహం ఈ ఐదూ శివుడి పనులే! సృష్టి, స్థితి పార్వతీదేవి చూసుకుంటే, లయ, తిరోధానం శివుడు చూసుకుంటాడట. అనుగ్రహం (ముక్తి) మాత్రం ఇద్దరూ ఇస్తారట. ఇక్కడ కూడా అర్ధనారీశ్వర తత్తమే! శివుడు ఏం చేసినా పార్వతి చేసినట్టే! పార్వతి ఏం అనుగ్రహించినా శివుడు ఇచ్చినట్టే. శివ భక్తులను పార్వతి కటాక్షిస్తే%ా% అమ్మవారి ఆరాధకులను శివుడు కాపు కాస్తుంటాడన్నమాట.

**ఆమెదే గెలుపు**

ఆదిదంపతుల సంసారంలోనూ అరమరికల్లేకుండా లేవు. ఓసారి గిల్లికజ్జాల స్థాయిలో ఉంటే, ఒక్కోసారి చిలికిచిలికి గాలివాన అయిన సందర్భాలూ ఉన్నాయి. పరమేశ్వరుడు కర్పూరమంత తెల్లగా ఉంటాడు. పార్వతేమో.. కాటుకంత నలుపు మనిషి. ఓసారి పార్వతి వంక చూస్తూ.. 'కాళీ.. నల్లదానా' అన్నాడట శంకరుడు. అందరి ముందు అలా అనడంతో ఆమె కస్సుమంది. దిగ్గునలేచి.. తపస్సుకు పూనుకొంది. బ్రహ్మదేవుడికై తపస్సు ఆచరించి.. ఆయన అనుగ్రహంతో స్వర్ణకాంతులీనే దేహాన్ని సంతరించుకుంది. బంగారు వన్నెలో మెరిసిపోతున్న అమ్మను చూసి.. శివుడు మరింత మురిసిపోయాడు. 'గౌరీ!' అంటూ పార్వతిని ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్నాడట. ఇంకోసారి ప్రమథ గణాలు శివుణ్ని తెగ పొగిడాయట. ఉబ్బితబ్బిబ్బయిన శంకరుడు పక్కనే ఉన్న పార్వతి వంక కాస్త గర్వంగా చూశాడట. పెనిమిటి ఆంతర్యం గ్రహించిన అమ్మవారు సర్లే అనుకుందట! తన చేతిలోని ఐదు రంధ్రాలు ఉన్న రత్నాల బంతిని భర్తకు ఇచ్చి.. అందులోకి చూడమన్నదట. యథాలాపంగా చూశాడు శివుడు. అందులో ఐదు బ్రహ్మాండాలు, ఐదు కైలాసాలు, ఐదుగురు శంకరులు కనిపించారట. అప్పుడు గానీ, అమ్మవారి శక్తి ఏపాటిదో అయ్యకు అర్థం కాలేదు. భార్యాభర్తల్లో ఒకరు హెచ్చులకు పోయినప్పుడు మరొకరు యుక్తిగా నెగ్గుకు రావాలని ఈ సన్నివేశం బోధిస్తుంది.

**భిన్నత్వంలో ఏకత్వం**

భిన్నధ్రువాలు ఆకర్షించుకుంటాయన్న భౌతిక శాస్త్ర నియమానికి పార్వతీపరమేశ్వరులు ఉదాహరణగా కనిపిస్తారు. వారిద్దరి రూపాలు పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. కానీ, మనసులు మాత్రం ఒకటే! ఇద్దరి రూప లావణ్యాలు, గుణగణాలూ వర్ణిస్తూ.. ఆదిశంకరులు అందించిన 'అర్ధనారీశ్వర స్తోత్రం' ఇదే విషయాన్ని స్పష్టం చేస్తుంది.

**చాంపేయగౌరార్ధ శరీరకాయై కర్పూరగౌరార్ధ శరీరకాయ**
**ధమ్మిల్లకాయై చ జటాధరాయ నమః శివాయై చ నమః శివాయ?**

'ఒకవైపు సంపెంగ పువ్వులా స్వర్ణకాంతులతో మెరిసిపోతున్న అమ్మ, మరోవైపు తెల్లని కర్పూర కాంతితో వెలిగిపోతున్న శివయ్య, ఒకవైపు సుందరమైన కొప్పు కలిగిన పార్వతీదేవి, మరోవైపు జడలు కట్టిన జటాజూటము కలిగిన పరమేశ్వరుడు%ా% ఆహా భిన్నరూపులు ఏక రూపమైన అర్ధనారీశ్వరునికి నమస్కరిస్తున్నాను' అని అర్ధనారీశ్వర స్తోత్రంలోని ఓ శ్లోకం విశదీకరిస్తుంది.



## ఆకాశం నుంచి దాడి జరుగుతోందా అన్నట్లు దూసుకొచ్చిన ఆ రాకెట్ శకలాలు

- గ్రీనిచ్ కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.30కు ఉత్తర ఐరోపా అంతటా ఆకాశంలో మండతూ గాలిలో దూసుకెళ్తున్న ఒక ప్రకాశవంతమైన వస్తువు కనిపించింది.
- "వెంటనే నాకు సైంటిఫిక్ మూవీ గుర్తుకు వచ్చింది. ఒక దళంగా ఏర్పడి, ఏదైనా దాడి చేయబోతున్నారేమో అనిపించింది." అని మాల్మోలో పనిచేసే సిమోన్ ఎరిక్సన్ అనే వ్యక్తి స్వీడిష్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్‌తో చెప్పారు.
- అయితే, ఈ పైరోటెక్నిక్స్ (ప్రకాశవంతమైన మెరుపులు వెనకున్న) వాస్తవం ఏంటంటే.. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ తిరిగి భూవాతావరణంలోకి ప్రవేశించడం వల్ల ఇది జరిగింది. డెన్మార్క్, స్వీడన్, ఇంగ్లాండ్‌లలో ఇవి కనిపించినట్లు కొన్ని రిపోర్టులు పేర్కొన్నాయి.
- ఈ మేరకు స్పేస్ ఎక్స్ కూడా ఒక వివరణ ఇచ్చినట్లు ది రిజిస్టర్ మేగజైన్ వెల్లడించింది. " గత వారం పోలండ్‌లో కూలిపోయిన శకలాలు ఫాల్కన్ 9 రెండో దశ రాకెట్ ప్రయోగానికి సంబంధించినవి. వాటిలో ఉండే ఆక్సీజన్ లీక్ కావడం వల్ల డీ ఆర్బిట్ బర్న్ జరగలేదు." అని స్పెస్ ఎక్స్ పేర్కొన్నట్లు ది రిజిస్టర్ వెల్లడించింది.పోలాండ్‌లో క్రాష్ అయిన ఈ రాకెట్ శకలాలు, యుక్రెయిన్‌లో కూడా పడి ఉండొచ్చని నిపుణులు అంటున్నారు.



గ్రీనిచ్ కాలమానం ప్రకారం 9.00 గంటలకు పోలాండ్‌లోని కొమోర్నికిలో తన గోదాము వెనుకాల పడి ఉన్న 1.5 మీటర్లు, 1 మీటరు పరిమాణంలోని ఒక కాలిపోయిన ట్యాంక్‌ను చూసి ఆడమ్ బోరుక్కి ఆశ్చర్యపోయారు."మేం పనికి వచ్చినప్పుడు, స్టోరేజ్ యార్డు విరిగిపడ్డ కరెంటు స్తంభాలతో అంతా చెల్లాచెదురుగా పడి ఉండటం చూశాం." అని బోరుక్కి బీబీసీతో చెప్పారు.గోదాములోని కొన్ని ఎలక్ట్రిక్ వస్తువులు, కాంక్రీటు బ్లాక్‌లు దెబ్బతిన్నాయని తెలిపారు."నాకు ఆశ్చర్యమేసింది. కాస్త భయంగా కూడా అనిపించింది. ఎవరికి దీనివల్ల హాని జరగకపోవడం సంతోషం." అని తెలిపారు.పోలిష్ స్పేస్ ఏజెన్సీ పోల్సాతో కలిసి పనిచేస్తున్న పోలీసులను బోరుక్కి సంప్రదించారు. ఆ గుర్తు తెలియని వస్తువు ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్ తయారు చేసిన ఫాల్కన్ 9 రాకెట్‌కు చెందినవని నిర్ధరించారు."ఈ ప్రాంతంలో ఈ వస్తువు ఎలా పడిందో మేం ఇన్వెస్టిగేట్ చేస్తున్నాం. అయితే, ఎవరికి దీనివల్ల హాని జరగకపోవడం ఊరట." అని స్థానిక పోలీసు అధికార ప్రతినిధి చెప్పారు.ఇలాంటి శకలాలనే పోలిష్ గ్రామం విరీకి సమీపంలోని అడవిలో కూడా గుర్తించినట్లు పోలిష్ పోలీసులు చెప్పారు.

అనియంత్రిత పద్ధతిలో రెండో దశలో ఫాల్కన్ 9 రాకెట్‌కు చెందిన శకలాలు పోలాండ్ వ్యాప్తంగా 2025 ఫిబ్రవరి 19న 4.46 నుంచి 4.48 మధ్యలో జరిగినట్లు పోల్సా ధ్రువీకరించింది.స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌ను ఎర్త్ థర్మోస్పియర్లోకి, కొన్నిసార్లు ఆపైకి ప్రజలను, పేలోడ్స్‌ను తరలించేందుకు వాడుతున్నారు. తిరిగి వాడుకునేలా ఈ రాకెట్‌ను డిజైన్ చేశారు.ఫిబ్రవరి 1న కాలిఫోర్నియా వాండెన్‌బర్గ్ ఎయిర్ ఫోర్స్ బేస్ నుంచి స్పేస్‌ఎక్స్ లాంచ్ చేసిన రాకెట్‌కు చెందిన శకలాలే ఇవి." నియంత్రిత విధానంలో ఇది భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించి, పసిఫిక్ మహాసముద్రంలో కూలిపోతుందని అనుకున్నాం." అని హార్వర్డ్ యూనివర్సిటీ ఆస్ట్రోఫిజిస్ట్ డాక్టర్ జోనాథన్ మెక్‌డోవెల్



బీబీసీతో చెప్పారు."కానీ, ఇంజిన్ ఫెయిల్ అయింది. గత కొన్ని వారాలుగా ఇది భూమి చుట్టూ తిరుగుతున్నట్లు మేం చూస్తున్నాం. అనియంత్రిత పద్ధతిలో ఇది భూవాతావరణంలోకి వస్తుందని మేం అంచనావేశాం. అదే ప్రజలకు ఆకాశంలో మండుతూ కనిపించింది." అని అన్నారు."ఈ శకలాలు గంటకు సుమారు 27 వేల కిలోమీటర్ల వేగంతో ఇంగ్లండ్ మీదుగా వ్యాపించాయి. ఆ తర్వాత కొన్ని భాగాలు స్కాండినేవియాలో, కొన్ని భాగాలు ఈస్టన్ యూరప్‌లో గంటకు కొన్ని వందల కిలోమీటర్ల వేగంతో పడిపోయాయి." అని వివరించారు.

నెలలో ఎన్నోసార్లు రాకెట్లు, ఉపగ్రహాలకు చెందిన అంతరిక్ష శకలాలు భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించాయి. భూవాతావరణంలోకి రాగానే, ఈ అంతరిక్ష శకలాలకు చెందిన ముక్కలు పూర్తిగా కాలిపోతాయి. పెద్ద ముక్కలు మాత్రమే భూమిపై పడతాయి.అనియంత్రిత పద్ధతిలో ఒక పెద్ద రాకెట్ తిరిగి భూమిపైకి రావడం చాలా అరుదని మెక్‌డోవెల్ చెప్పారు. దీనివల్ల ప్రమాదం చేకూరే అవకాశం ఉంటుందన్నారు."అయితే, ఇప్పటి వరకు అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. కానీ, భూ కక్ష్యలో ఎన్ని ఎక్కువ ఉంచితే, అంత ఎక్కువగా మన అదృష్టం తొలగిపోతుంది." అని చెప్పారు."స్పేస్‌ఎక్స్ ఫాల్కన్‌తో కలుపుకుని ఇది నాలుగవ ప్రమాదం. ఇది ఆందోళనకర విషయం. ఇంజిన్ ఫెయిల్యూర్ లాంటి లోపాలు చూస్తుంటే ఇవి సాధారణంగా మారుతున్నట్లు అనిపిస్తుంది." అని అన్నారు.ఇప్పటి వరకు శకలాలకు చెందిన పెద్ద పెద్ద ముక్కలు పోలాండ్‌లో పడినట్లు తేలింది. పశ్చిమ యుక్రెయిన్‌లో కూడా ఇవి క్రాష్ అయినట్లు డాక్టర్ మెక్‌డోవెల్ భావిస్తున్నారు. ఎందుకంటే, అక్కడ కూడా ఆకాశంలో తోకచుక్కల లాంటి వెలుతురులు స్పష్టంగా కనిపించాయి.మన నాగరికత ఎలా మారుతుందనే దానికి ఇదొక అపశకునం అని మెక్‌డోవెల్ అన్నారు. దీనిపై స్పందన కోసం బీబీసీ స్పేస్‌ఎక్స్ సంస్థను సంప్రదించింది.



# చెదిరిపోతున్న ఐటీ కల



గత రెండు దశాబ్దాలుగా మధ్యతరగతి ప్రజల మనస్తత్వాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. మరింత మెరుగైన జీవితాన్ని ఆశిస్తున్న తల్లిదండ్రులు తాము కష్టపడుతూ పిల్లలను ఐటీ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని కలలుగన్నారు.తమ పిల్లాడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని చెప్పుకోవాలని ఉవ్విళ్లూరారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వారి ఆశలను చిదిమేస్తున్నది. భవిష్యత్తులో ఐటీ ఉద్యోగాలను కృత్రిమ మేధ అమాంతం మింగేస్తుందన్న భయాలు నెలకొన్నాయి.ఇన్ఫోసిస్ మైసూర్ క్యాంపస్ ఇటీవల 400 మంది ట్రైనీ ఉద్యోగులను తొలగించడం ఏఐ ఇస్తున్న హెచ్చరికగానే భావించాలి. నిజానికి భారత్‌లో అత్యధిక వేతనాలు చెల్లిస్తున్నది ఐటీ రంగమే. అయితే, కృత్రిమ మేధ రాకతో ఇప్పుడు దీనిని గత చరిత్రగానే చెప్పుకోవాలి. నెలకు రూ.20 వేల నుంచి రూ. 25 వేలు అందుకున్న ఇద్దరు ఫ్రెషర్ల స్థానంలో రూ. 17 వేలు మాత్రమే చెల్లించి ఏఐతో వారి సేవలను భర్తీ చేసుకునే వెసులుబాటు ఇప్పుడు ఐటీ కంపెనీలకు లభించింది. అదే నెలకు రూ. 17,500 ఖర్చు చేస్తే పీహెచ్‌డీ స్థాయి ఏఐ ఏజెంట్‌ను యాక్సెస్ చేసుకొని నెలకు రూ. 70 వేల నుంచి రూ. లక్ష వేతనం చెల్లిస్తున్న ఉద్యోగులను భర్తీ చేసుకోవచ్చు. బడా ఐటీ కంపెనీలకు ఈ విషయం రెండేండ్ల క్రితమే తెలుసు. 2022 ఏడాది చివరలో వచ్చిన 'చాట్‌జీపీటీ' ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో పెను ప్రకంపనలే సృష్టించింది. టెక్ కంపెనీలకు ఇది ఒక రకంగా వరం కాగా, మరో రకంగా ముప్పు కూడా పొంచి ఉన్నది.మరీ ముఖ్యంగా భారత్‌లోని ఐటీ కంపెనీలకు ఏఐ భయం పట్టుకుంది. ఇక్కడి సంస్థల్లో చాలావరకు విదేశీ కంపెనీలకు పనిచేస్తాయి. వారికి కావాల్సిన విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి అందిస్తాయి. వారి డాటాను డిజిటలైజ్ చేస్తాయి. అయితే, ఇప్పుడు విదేశీ కంపెనీలు భారత్‌కు ఔట్ సోర్సింగ్ ఇవ్వడానికి బదులు చాట్‌జీపీటీకే ఆ పని అప్పగించే అవకాశం ఉన్నది. 'స్టెబిలిటీ ఏఐ' రూపకర్త ఇమాద్ మొస్టాక్ 2023 జూలైలోనే ఈ పరిణామాన్ని అంచనా వేశారు. ఏఐ వల్ల తొలుత ఉద్యోగాలు కోల్పోయేది భారత్‌లోని ఐటీ కోడర్లేనని హెచ్చరించారు. భారత్‌లోని కోడ్ రైటర్ల కంటే ఏఐ మరింత మెరుగ్గా పనిచేస్తుందని, భారతీయ కంపెనీలు ఇందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.గత రెండేండ్లుగా చూసుకుంటే ఐటీ ఉద్యోగాల సంఖ్య క్రమంగా పడిపోతున్నది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో వంటివి 2023-24 నుంచి ఉద్యోగుల సంఖ్యను కుదిస్తున్నాయి. వేతన పెంపుదలను కూడా ఆలస్యం చేస్తున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) గణాంకాల ప్రకారం.. క్లరికల్ స్టాఫ్, టెక్నీషియన్లు కాకుండా ఇండియాలో దాదాపు రెండు కోట్ల మంది వైట్‌కాలర్ ఉద్యోగాలు చేస్తున్నారు. మేజర్ ఐటీ కంపెనీల్లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా టాప్-5లో కొనసాగుతున్నాయి.ఐటీ ఉద్యోగాలు సాధిస్తే తమ బతుకులు గాడిన పడతాయన్న ఆశతో దేశంలోని మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను కంప్యూటర్ సైన్స్ డిగ్రీ వైపు బలవంతంగా పంపుతున్నారు. ఇందుకోసం సంపాదించుకున్న మొత్తాన్ని ఐటీ చదువులకు వెచ్చిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం13 లక్షల మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ కోర్సులు చేస్తున్నారు. నిజానికి ఐటీ జాబ్ సౌకర్యవంతమైన జీవితానికి గ్యారెంటీ మాత్రమే కాదు.. విదేశాల్లో, మరీ ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో ఉద్యోగానికి అది తలుపులు తెరుస్తుంది.విదేశీ కంపెనీలు భారత్‌లోని టెక్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం వెనుక బలమైన కారణమే ఉంది. ఎందుకంటే భారత్‌లోని టెక్ కంపెనీలు చాలా తక్కువ ధరకే ప్రాజెక్టులు చేసి పెడతాయి. దీనినిబట్టి అర్థం చేసుకోవాల్సింది ఒకటి ఉంది. రానున్న రోజుల్లో ఐటీ రంగంలో ఉద్యోగాలు పెరిగినా వేతనం మాత్రం తగ్గుతుంది. ప్రస్తుతం పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లకు మధ్యస్థంగా నెలకు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు ఆఫర్ చేస్తున్నాయి. పదేండ్ల క్రితంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2015లో వాస్తవ కొనుగోలు శక్తి రూ. 25 వేలు ఉంటే ప్రస్తుతం అది రూ. 40 వేలుగా ఉన్నది. అప్పట్లో వేతన పెంపు కూడాఎక్కువగా ఉండటంతోపాటు క్రమం తప్పకుండా ఉండేది. ఇప్పుడా స్థాయికి చేరుకోవాలంటే చాలా కాలం పడుతుంది.'బ్లూమ్‌బర్గ్' సర్వే ప్రకారం వచ్చే కొన్ని సంవత్సరాల్లో వాల్‌స్ట్రీట్‌లో ఏకంగా 2 లక్షల ఉద్యోగాలు మాయమయ్యే అవకాశం ఉన్నది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో సగానికి పైగా ఉద్యోగాలను ఏఐ మింగేస్తుందని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని మధ్యతరగతికి ఇది మరో ఎదురుదెబ్బనే చెప్పాలి. ఎందుకంటే వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఎక్కువ శాతం ఆర్థిక రంగంలోనే ఉన్నాయి.ఇక, తాజా పరిణామాలు మధ్యతరగతికి ఒక గుణపాఠంగానే భావించాలి. పిల్లలకు ఇష్టం లేకున్నా కంప్యూటర్ సైన్స్ వైపే వెళ్లాలంటూ వారిపై ఒత్తిడి తీసుకురావడం మానుకోవాలి. గత రెండు దశాబ్దాలుగా ఐటీ ఉద్యోగాలు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ, సూపర్ టాలెంట్ ఉంటే తప్ప ఇప్పుడు మనుగడ సాగించలేని పరిస్థితులున్నాయి. అయితే, ఇది ఒక్క ఇండియాకే పరిమితమైన సమస్య కాదు. ప్రతి చోటా ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. అమెరికాలో కొవిడ్‌కు ముందున్న కాలంతో పోలిస్తే సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ ఉద్యోగాలు 35 శాతం పడిపోయాయి. ముఖ్యంగా చాట్ జీపీటీ వచ్చాక ఉద్యోగాల్లో క్షీణత మొదలైంది. మరో చేదు నిజం ఏంటంటే.. ఏఐ ప్రభావం ఒక్క టెక్ రంగానికే పరిమితం కాదు, ప్రతి రంగంలోనూ ఇది ఉద్యోగాలను భర్తీ చేయగలదు.'బ్లూమ్‌బర్గ్' సర్వే ప్రకారం వచ్చే కొన్ని సంవత్సరాల్లో వాల్‌స్ట్రీట్‌లో ఏకంగా 2 లక్షల ఉద్యోగాలు మాయమయ్యే అవకాశం ఉన్నది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో సగానికి పైగా ఉద్యోగాలను ఏఐ మింగేస్తుందని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని మధ్యతరగతికి ఇది మరో ఎదురుదెబ్బనే చెప్పాలి. ఎందుకంటే వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఎక్కువ శాతం ఆర్థిక రంగంలోనే ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి ఒక తరం.. వారి తల్లిదండ్రుల కంటే తక్కువ సంపాదించే ప్రమాదంలో పడింది. ఉద్యోగాలు రాని యువతీయువకులు వారి తల్లిదండ్రులపైనే ఆధారపడతారు. వివాహాలు ఆలస్యమవుతాయి. ఇది వారిని మానసికంగా కుంగదీస్తుంది. నిరాశ పెరుగుతుంది. చిన్నచిన్న విషయాలకే గొడవలు పడటం సర్వసాధారణం అయిపోతుంది.భారతదేశంలో నాలుగు దశాబ్దాలుగా మధ్యతరగతి ప్రజలు ఐటీ కలల చుట్టూనే తిరుగుతున్నారు. కాబట్టి తర్వాతి తరమైనా ఆనందంగా జీవించాల్సిన అవసరం ఉన్నది. స్నేహితులతో గడపడం, పార్కులో ఓ సాయంత్రం అలా వాకింగ్ చేయడం, పుస్తకం చదవడం, ఆడిపాడటం ద్వారా ఆనందాన్ని వెతుక్కోవాలి. సూర్యుడు ఉదయించడానికి ముందు వచ్చే చీకటి కాలానికి మధ్యతరగతి ప్రజలు సిద్ధంగా ఉండాలి.

# ఆన్‌లైన్ మోసాలు.. గూగుల్ చిట్కాలు!!

సాంకేతికతతోపాటు సైబర్ మోసాలూ పెరుగుతున్నాయి. రోజుకో రూపుతో పుట్టుకొస్తూ.. అమాయకులను దోచుకుంటున్నాయి. ఇప్పటికే చాలామంది జాగ్రత్తగా ఉంటున్నా.. మోసగాళ్లు కూడా కొత్తకొత్త పద్ధతుల్లో వల వేస్తున్నారు. ఫేక్ లింకులు, వెబ్‌సైట్లు, అకౌంట్ హ్యాకింగ్ టెక్నిక్స్ ద్వారా బురిడీ కొట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు గూగుల్ కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలు విడుదల చేసింది. అవేంటో చూద్దాం!

పండుగలుసెలవులప్పుడు డిస్కౌంట్ల పేరుతో సైబర్ నేరగాళ్లు సైలెంట్‌గా మోసాలు చేస్తున్నారు. ఇంకొందరు మాయగాళ్లు డొనేషన్ పేరుతోనూ డబ్బులు గుంజుతున్నారు. అందుకే, ఆన్‌లైన్ షాపింగ్, డొనేషన్లు లాంటివి చేస్తున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడూ అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఆశ్రయించాలి. సదరు వెబ్‌సైట్, సంస్థల వివరాలను ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవడం మంచిది.

**కింది సూచనలను విధిగా ఫాలో అయితే**
**ఆన్‌లైన్ మోసాలబారిన పడకుండా ఉంటారు.**

షాపింగ్ చేయాలని అనుకుంటే.. అధికారిక వెబ్‌సైట్‌ల నుంచే చేయాలి.
చెల్లింపులు చేసేముందు ఆ ప్లాట్‌ఫామ్ నమ్మదగినదేనా? అని చెక్ చేసుకోవాలి.
విరాళం ఇచ్చే ముందు ఆ సంస్థ నిజమేనా? అధికారిక వెబ్‌సైట్ ఉందా? అని పరిశీలించాలి.
లింక్‌పై క్లిక్ చేసేముందు.. యూఆర్ఎల్‌ను ఒకసారి వెరిఫై చేసుకోవాలి.

**ఇన్వెస్ట్‌మెంట్ అంటూ.. ఈజీగా!**

ఇటీవల సోషల్ మీడియాలో ప్రముఖ నటులు, వ్యాపారవేత్తల పేరుతోనూ పెట్టుబడుల స్కాములు పెరుగుతున్నాయి. 'ఇప్పుడే ఇన్వెస్ట్ చేస్తే డబుల్ లాభం!' అంటూ.. అమాయకులను ఊరిస్తున్నారు. లాభాలకు ఆశపడి వారు చెప్పినట్టు చేస్తే.. ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయం. 'తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం!', 'ఒక్క నెలలోనే మీ డబ్బులు డబుల్!' అంటూ కనిపించే యాడ్స్ వెనక సైబర్ నేరగాళ్ల వలలు ఉంటాయని గుర్తుంచుకోండి. ఇలాంటి వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. తెరపై కనిపించే ప్రముఖ ముఖాల్లో హావభావాలు తేడాగా ఉంటే.. ఆ ప్రకటనలూ తేడావేనని తెలుసుకోండి. అవి డీప్‌ఫేక్ టెక్నాలజీతో సృష్టించినవే కావొచ్చు. పెట్టుబడి పెట్టాలనుకుంటే.. అనుభవం ఉన్న ఫైనాన్షియల్ నిపుణుల సూచనలు ఫాలో అవ్వడమే ఉత్తమం. ఈ విషయంలో.. ఈ టిప్స్ చాలా ముఖ్యం!

**ఎవరైనా భారీ లాభాలు వస్తాయని చెబితే**
**అది మోసమయ్యే అవకాశమే ఎక్కువ.**

వీడియోల్లో కనిపించే ప్రముఖుల హావభావాలు, లిప్ సింక్‌లో ఏవైనా తేడాలుంటే.. అది డీప్‌ఫేక్ కావచ్చు.

సినిమా తారలు, వ్యాపార ప్రముఖులు ప్రమోట్ చేస్తున్న స్కీమ్ నిజమేనా? కాదా? అని అధికారిక సోర్సుల ద్వారా తెలుసుకోవాలి.

**వెబ్‌సైట్లు.. వెరిఫైలు**

వెబ్‌సైట్లలో కొనుగోలు చేసేముందు.. అది నిజమైనదా? కాదా? అన్నది కచ్చితంగా తెలుసుకోవాలి. ముఖ్యంగా, పెద్దపెద్ద డిస్కౌంట్లు, తక్కువ ధరలకు వస్తువులను ఆఫర్ చేసే సైట్లను ప్రత్యేకంగా పరిశీలించాలి. ఇందుకోసం గూగుల్‌లో '%గూఎశీబ్ ష్ట్రఱం తీవంబశ్రీ%' అనే ఫీచర్ ఉంది. దీని ద్వారా వెబ్‌సైట్ విశ్వసనీయతను తెలుసుకోవచ్చు. అంతేగాక, '%వీఎ ాూం జవత్‌వతీ%' ద్వారా ప్రకటనల వివరాలు కూడా తెలుసుకోవచ్చు. ఇవీ ఫాలో అవ్వండి.

**'జాబ్' అంటూ జాదూ!**

ఇటీవల నకిలీ ఉద్యోగ ప్రకటనలతో యువత నుంచీ అందినకాడికి దండుకుంటున్నారు. 'జాబ్' ఆఫర్ అంటూ.. జాదూ చేసేస్తున్నారు. ముఖ్యంగా, ఇంట్లో కూర్చొని పెద్దమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని చెప్పే ఉద్యోగ అవకాశాలను నిశితంగా పరిశీలించాలి. ఏదైనా కంపెనీ ముందుగా డబ్బు అడిగితే.. అది నకిలీ కావచ్చని గుర్తించాలి. నిజమైన సంస్థలు ఎప్పుడూ ఉద్యోగ అభ్యర్థులను డబ్బు చెల్లించమని అడగవు. అందుకే ఈ నియమాలు.




**మామూలుగా ఏ కంపెనీ అయినా**
**ఉద్యోగం కోసం డబ్బులు అడగదు.**

తక్కువ పని, ఎక్కువ జీతం అంటూ కాల్ వస్తే.. అది ఫేక్ అని గుర్తించాలి.
ఫిర్యాదు చేయాలనుకుంటే ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సంప్రదించాలి.

**రుణాల పేరుతో నిలువునా!**

నిజమైన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఎప్పుడూ వ్యక్తిగత సమాచారాన్ని అడగవు. కానీ, చాలా ఫేక్ లోన్ యాప్స్ వినియోగదారుల ఫొటోలు, కాంటాక్ట్ డీటెయిల్స్, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుని.. వారిని భయపెడుతున్నాయి. రుణాల పేరుచెప్పి.. నిలువునా దోచుకుంటున్నాయి. గూగుల్ సూచనల ప్రకారం, ఎప్పుడైనా లైసెన్స్ పొందిన ఆర్థిక సంస్థల ద్వారా మాత్రమే రుణాలు తీసుకోవాలి. ప్లే స్టోర్‌లో అనుమానాస్పదమైన యాప్ ఉంటే.. దాని గురించి రిపోర్ట్ చేయండి. ఈ విషయంలో ఈ జాగ్రత్తలు తప్పని సరి..

కేవలం రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ల నుంచే రుణం తీసుకోవాలి.
మీ పర్సనల్ డేటా అడిగే యాప్‌లు మోసపూరితమైనవిగా భావించాలి.
ఎవరైనా తక్కువ డాక్యుమెంట్లతో వెంటనే రుణం ఇస్తామంటే అప్రమత్తంగా ఉండాలి.

సో.. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏది నిజమో.. ఏది నకిలీదో తెలుసుకోవడం చాలా అవసరం. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకోవాలంటే సందేహాస్పదంగా ఉండే లింకులను క్లిక్ చేయకూడదు. ఏవైనా డీల్స్, ఆఫర్లు చూసిన వెంటనే అధికారిక వనరుల ద్వారా చెక్ చేసుకోవాలి. గూగుల్ ఇచ్చిన ఈ సూచనలను పాటిస్తే, ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడకుండా ఉండొచ్చు.

**యాక్సెస్.. ఇవ్వొద్దు**

ఏదైనా కంపెనీ ప్రతినిధి మీకు కాల్ చేసి.. మీ ఫోన్ లేదా కంప్యూటర్లో సమస్య ఉందని చెబితే నమ్మవద్దు. గూగుల్ ప్రకారం, అసలు కంపెనీలు ఎప్పుడూ ముందుగా వినియోగదారులను సంప్రదించవు. ఇలాంటి మోసాల నుంచి తప్పించుకోవాలంటే, ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్ లేదా హెల్ప్‌లైన్ ద్వారా మాత్రమే సహాయం పొందాలి. ఇంకా భద్రత పెంచుకోవాలంటే, ఈ సెక్యూరిటీ చిట్కాలు చూడండి.


ఎవరైనా అకస్మాత్తుగా మీకు కాల్ చేసి, మీ కంప్యూటర్‌లో సమస్య ఉందని చెప్తే అప్రమత్తంగా ఉండాలి.
మీ ల్యాప్‌టాప్ లేదా ఫోన్‌ను ఎవరూ రిమోట్ యాక్సెస్ తీసుకోవడానికి అనుమతించకూడదు.
దృఢమైన భద్రత కోసం 2-స్టెప్ వెరిఫికేషన్ లేదా పాస్‌వర్డ్ మేనేజర్ ఉపయోగించండి.

# సోషల్ దునియాను దున్నేద్దామిలా!

సమాజంలో గొప్పగా బతకాలంటే.. ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. సంప్రదాయాలు పాటిస్తూ, నియమాలకు కట్టుబడుతూ వాటిని ఎదుర్కొన్నవాళ్లు సూపర్ అనిపించుకుంటారు! మరి సోషల్ మీడియాలో నెగ్గుకురావాలంటే.. కొన్ని సూత్రాలు తెలుసుకోవాలి. వాటిని కచ్చితంగా పాటించాలి. ఏది, ఎక్కడ పోస్టు చేయాలి? ఎవరిని ట్యాగ్ చేయాలి? ఎలాంటి హ్యాష్‌ట్యాగ్ పెట్టాలి? ఈ విషయాలన్నీ తెలిస్తే సోషల్ దునియాలో మీరు అదుర్స్ అనిపించుకుంటారు.నిద్ర లేచింది మొదలు ఎన్ని పనులున్నా.. నెట్టింట్లోకి తరచూ తొంగి చూస్తున్నాం. లెక్కకు మిక్కిలి పోస్టులు పెడుతున్నాం. లైకులొస్తే హైకూలు పాడుకుంటున్నాం. నెగెటివ్ కామెంట్లు వస్తే కుదేలవుతున్నాం. ఇలా సామాజిక మాధ్యమాల్లో నిరంతరం ఉనికిని చాటుకుంటూనే ఉన్నాం. నిద్రలో తప్ప.. ఫోన్ పక్కనపెట్టి ఓ రెండు గంటలు ఉండటం దాదాపు అసాధ్యంగా మారిపోయింది. కాస్త కఠినంగా ఉందాం అనుకున్నా.. గంట గడవకముందే ఎక్స్‌లో చిట్టిపొట్టి కబుర్లు పంచుకోవాలనిపిస్తుంది. ఇన్‌స్టా రీల్ పోస్టు చేయాలనిపిస్తుంది. అలాగని అనుకున్నవన్నీ సామాజిక మాధ్యమాల్లో పెట్టేసి పండుగ చేసుకుంటానంటే పొరపాటే! పోస్టు చేసే ముందు కాస్త ఆలోచించాలి. అప్పుడే మీరు మంచోళ్లు అనిపించుకుంటారు.

**ఫ్రీగా ఫొటోలు..**

పొడి పొడి మాటల్లో.. చేసే పోస్టు అంత ఆసక్తిగా ఉండదు. అదే అక్షరాలకు ఆకట్టుకునే ఫొటో జోడిస్తే ఫాలోవర్లు కచ్చితంగా ఆగి



చూస్తారు, తర్వాత చదువుతారు. అయితే దొరికిన ఇమేజ్ వ్యాసానికి జత చేస్తే కచ్చితంగా ఎప్పుడో ఒకప్పుడు కాపీరైట్స్ సమస్య రావచ్చు! అందుకే సోషల్ మీడియాలో పోస్టు చేయడానికి మీరు క్లిక్‌మనిపించిన ఫొటోలకే తొలి ప్రాధాన్యం ఇవ్వండి. కాపీరైట్స్ సమస్య లేకుండా ఉచితంగా ఫొటోలను అందించే ఇమేజ్ స్టాక్ వెబ్‌సైట్లు ఉన్నాయి. వాటినుంచి ఇమేజ్‌లు డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. ఈ సైట్లలో విభాగాల వారీగా ఫొటోలను వెతకొచ్చు. ఈ వెబ్‌లింక్‌లు ప్రయత్నించండి.


# ఇదీ ఎస్ఎల్‌బీసీ కథ !

**ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రతి సాగునీటి ప్రాజెక్టు**

**తెలంగాణకు జరిగిన ద్రోహానికి సాక్ష్యమే!**

**తాజాగా ఇవుడు వార్తల్లోకెక్కిన శ్రీశైలం ఎడమ గట్టు**

**కాలువ పథకం దానికి మినహాయింపు కాదు**




ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రతి సాగునీటి ప్రాజెక్టు తెలంగాణకు జరిగిన ద్రోహానికి సాక్ష్యమే! తాజాగా ఇవుడు వార్తల్లోకెక్కిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం దానికి మినహాయింపు కాదు. ఇంకా చెప్పాలంటే ఆంధ్ర ప్రాంతీయులు తెలంగాణకు చేసిన ద్రోహాన్ని సరిదిద్దడానికి తెలంగాణకు చెందిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆయన చొరవతో పురుడు పోసుకున్న పథకమిది.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం కథ చాలా పెద్దది. దీని గురించి చెప్పాలంటే అనేక తరాల వెనక్కి వెళ్లాలి. తెలంగాణ ప్రయోజనాలను కేంద్రరాష్ట్రాల్లో అధికారం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ ఎలా కాలరాచిందీ తెలుసుకోవాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ముందు ఆంధ్ర ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలో ఉంటే, తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉండేవి. ఆ కాలంలోనే మద్రాసు, హైదరాబాద్ రాష్ట్రాలు కలిసి కృష్ణానదికి ఉపనది అయిన తుంగభద్ర మీద నిధులు వెచ్చించి తుంగభద్ర ప్రాజెక్టును నిర్మించాయి. తర్వాత కాలంలో కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైంది. అప్పటికే గోదావరి బ్యారేజ్, కృష్ణా బ్యారేజీల వల్ల కలిగే ప్రయోజనాలు, అవి సృష్టించిన సంపద చూసిన ఆంధ్ర ప్రాంతీయులు తుంగభద్ర ప్రాజెక్టు ఉన్న బళ్లారి జిల్లాను ఆంధ్రలో కలుపుకోవాలని విశ్వప్రయత్నం చేసినా అది సాకారం కాలేదు. దీనితో వారి దృష్టి కృష్ణానది మీదికి మళ్లింది. ఆ నది మీద ఇవాల్టి శ్రీశైలం కు కాస్త అటుఇటుగా సిద్దేశ్వరం ప్రాజెక్టు, నాగార్జున సాగర్ సమీపంలో పులిచింతల ప్రాజెక్టులు కట్టాలని డిమాండ్లు మొదలయ్యాయి. ఎందుకంటే సిద్దేశ్వరంతో రాయలసీమ, పులిచింతలతో కోస్తాంధ్ర సస్యశ్యామలమవుతాయి.ఇదే సమయంలో ఇటు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ఇదే నది మీద ఎగువన అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దిగువన ఏలేశ్వరం ప్రాజెక్టుకోసం ప్రతిపాదనలు రూపొందించింది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుతో హైదరాబాద్ ప్రతిపాదనలు చెత్తబుట్ట పాలయ్యాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు కట్టాల్సిన ప్రాంతం కర్నాటకలోకి వెళ్లి పోయింది. దానితో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ప్రతిపాదన కాలగర్భంలో కలిసిపోయింది.ఇక మిగిలిన ఏలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో ఇపుడు నాగార్జునసాగర్ కట్టిన నందికొండ వద్దకు మార్చారు. ఇక్కడే తెలంగాణ ప్రయోజనాలు శాశ్వతంగా దెబ్బతిన్నాయి. ఎందుకంటే ప్రతిపాదిత ఏలేశ్వరం ప్రాజెక్టు ప్రాంతం నందికొండతో పోలిస్తే సముద్రమట్టానికి ఎత్తున ఉంటుంది. అక్కడ నిపుణులు సూచించినట్టు రెండు కొండల మధ్య ప్రాజెక్టు కడితే నల్లగొండ ఉమ్మడి జిల్లా మొత్తానికి, ఇంకా ఆపై ప్రాంతాలకు గ్రావిటీ కాల్వల ద్వారా నీరు అందుతుంది. అయితే తమ ప్రాంతానికే నీరు మళ్లించుకోవాలన్న కుట్రతో ఆంధ్ర నీటిపారుదల ఇంజినీరు కేఎల్ రావు సూచన మేరకు దాన్ని దిగువకు తరలించి నందికొండ వద్ద కట్టారు. ఈ ద్రోహం ఇక్కడితో ఆగలేదు. తెలంగాణ వైపు కట్టిన నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కూడా సముద్రమట్టానికి చాలా దిగువన ఉంది. దీనితో ఎత్తున ఉన్న నల్లగొండ జిల్లాలో కొన్ని ప్రాంతాలకే సాగర్ నీరు పరిమితం కావలిసి వచ్చింది. వాస్తవానికి నల్లగొండ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు ఉన్న ఏకైక ఆధారం కృష్ణా నది మాత్రమే. ఏలేశ్వరంనుంచి గ్రావిటీ ద్వారా నీరందే అవకాశం నాగార్జునసాగర్‌కు ప్రాజెక్టు మార్పువల్ల శాశ్వతంగా దూరమైంది. 1969 ఉద్యమంలో ఈ అంశాన్ని ఉద్యమకారులు లేవనెత్తినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదు. పైగా 1973లో ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల కేటాయింపులపై నియమించిన బచావత్ ట్రిబ్యునల్‌కు కృష్ణా డెల్టా, కేసీ కాలువ అవసరాలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరిందే తప్ప నల్లగొండకు నీరందించే ఏ పథకాన్నీ సూచించలేదు.అయితే ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మర్రి చెన్నారెడ్డి అయిన తర్వాత ఈ అన్యాయాన్ని సవరించేందుకు 'నల్లగొండకు గ్రావిటీ ద్వారా సాగునీరందించే ప్రత్యామ్నాయ పథకాన్ని' రూపొందించాలని అధికారులను, సాగునీటి రంగ నిపుణులను ఆదేశించారు. 1978లో ఇచ్చిన ఈ ఆదేశం కార్యరూపం దాల్చడానికి నాలుగేండ్లు పట్టింది. 1981లో నిపుణులు ప్రత్యామ్నాయ పథకంగా ఎత్తున ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సొరంగ మార్గం ద్వారా నీరు తరలించేలా శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పథకం చేపట్టాలని నివేదిక ఇచ్చారు. దీనిద్వారా మాత్రమే నల్లగొండకు గ్రావిటీ ద్వారా నీరు అందించే అవకాశం ఉందని తేల్చి చెప్పారు. దీనివల్ల సుమారు 3 లక్షల ఎకరాలకు సాగునీరు, దారి పొడవునా గ్రామాలకు తాగునీరు అందించవచ్చునని సూచించారు.సొరంగమే ఎందుకు?: ఆ రోజుల్లో సొరంగం వంటి క్లిష్ట తరమైన ఆప్షన్ తీసుకోవడానికి కారణం ఉంది. ఎందుకంటే అప్పటి వరకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అంతగా అనుభవంలో లేవు. ఉన్నా అవి చిన్నపాటి పథకాలు మాత్రమే. ఆ పథకాల సక్సెస్ శాతాలు అంత ఆకర్షణీయంగా కూడా లేవు. కాబట్టి ఆ రోజుల్లో లిఫ్ట్ పథకాల గురించి పెద్దగా ఆలోచించలేదు. ఇదిలా ఉంటే ప్రభుత్వం చెప్పిన పథకాలు ముందుకు పడకపోవడం, వరుస కరువులు, సాగునీటి కటకటల నేపథ్యంలో గోపాల్‌రెడ్డి అనే అభ్యుదయ రైతు.. తోటి రైతులతో కలిసి నిధులు సమీకరించి సాగర్ కాల్వల మీద అక్కడక్కడా లిఫ్ట్ పథకాలను చేపట్టారు. అంటే రైతులే తమ సొంత ఖర్చుతో లిఫ్ట్‌లు ఏర్పాటు చేసుకొని వాటి కరెంటు బిల్లులు కూడా తమ జేబునుంచి పెట్టుకునే వారు. అయితే అప్పటికే ఆంధ్రలో కాల్వల మీద చిన్నచిన్న లిఫ్టులుండేవి. వాటిని మాత్రం ప్రభుత్వమే తన సొంత ఖర్చుతో నిర్వహించేది. తెలంగాణకు వచ్చేసరికి ఇవి రైతులే ఏర్పాటు చేసుకున్నారు కాబట్టి ఆ ఖర్చు వాళ్లే పెట్టుకుంటారన్నట్టు పట్టించుకోవడం మానేసింది. తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభమై కేసీఆర్ ఈ దుర్నీతిని ఎండగట్టేదాక ఇదే విధానం కొనసాగింది.భారీ ఉద్యమాలు.. ఎత్తిపోతల డిమాండ్లు: ఈలోగా నల్లగొండ నీటి కష్టాలు పెరగడం, ఫ్లోరోసిస్ సమస్య వెలికిరావడంతో జిల్లాకు సాగునీరు -తాగునీరు కావాలన్న డిమాండ్లతో రైతులు భారీ ఉద్యమాలు చేపట్టారు. మరోవైపు ఆ మధ్యకాలంలో దేశంలో అనేకచోట్ల ఎత్తిపోతల పథకాలు విజయవంతం కావడంతో సాగర్ మీద ఎత్తిపోతల పథకాలు చేపట్టి నీరివ్వాలనే డిమాండ్‌కు బలం చేకూరింది. రాష్ట్రంలో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాలు మరింత ఊపందుకున్న నేపథ్యంలో నల్లగొండ సాగునీటి సమస్య మీద అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు ఎప్పటిలాగే శ్రీశైలం- టన్నెల్ కథ వినిపించారు. అది తప్ప మార్గాంతరం లేదన్నారు. అయితే విపక్షాలు ఈ ప్రతిపాదనపై విరుచుకుపడ్డాయి. అసలు టన్నెల్ విధానంలో నిర్మాణం చేపడితే ఈ పథకం ఎప్పటికి పూర్తవుతుందని నిలదీశాయి. అప్పటిదాక నల్లగొండ పరిస్థితి ఏమిటని ప్రశ్నించాయి. అప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో లిఫ్ట్ పథకాలు బాగానడుస్తున్నాయి కాబట్టి తాత్కాలికంగానైనా సాగర్‌నుంచి నీటిని లిఫ్ట్ చేసి నల్లగొండకు ఇవ్వాలని పట్టుబట్టాయి. ముందు లిఫ్ట్ ద్వారా నీళ్లిచ్చి ఆ తర్వాత ఎస్సెల్బీసీ పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించాయి. ఈ వాదనను అన్ని పక్షాలు సమర్థించాయి. దీనికి ప్రభుత్వం అంగీకరించింది. అయితే ఎన్టీఆర్ అధికారంలో ఉన్న దాదాపు 7 ఏండ్లలో ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చాక తన సొంత ఎజెండా అమలులో భాగంగా ఎస్సెల్బీసీ పథకంలో మార్పులు చేశారు.చంద్రబాబు బుర్రలో పుట్టిన తుంపరసేద్యం నిబంధనను ఈ పథకానికి అంటగట్టి ప్రతిపాదిత ఆయకట్టును రెండున్నర రెట్లు పెంచారు. ఎస్సెల్బీసీ నీటిని తుంపర సేద్యం పద్ధతిలో మాత్రమే వాడుకోవాలని నిబంధన విధించారు. దీనిపై రైతులు భగ్గుమన్నారు. ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో ఆనాటి ప్రభుత్వం సాగర్ బ్యాక్‌వాటర్ వద్ద పుట్టంగండి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేసింది.అయితే ఆ లిఫ్ట్ పథకాన్ని వివిధ అవసరాలకు కేటాయించడంతో ఆనాటి శంకుస్థాపన కార్యక్రమం యుద్ధరంగంగా మారిపోయింది. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఓ ఎస్ఐ మరణించారు. చివరికి లిఫ్ట్ పథకం కాల్వల పనులు పూర్తయ్యాయి. అయితే ఎస్సెల్బీసీ పథకం మాత్రం ప్రారంభం కాలేదు. అదిగో ఇదిగో అనే మాటలతోనే నెట్టుకు వచ్చారు. ఈ పథకానికి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుమతుల విషయంలో పెద్దగా సహకారం అందించలేదు.

**భారీ బ్యాలెట్ నిరసన..:** ప్రభుత్వ తాత్సారానికి నిరసనగా ఉద్యమాలు వెల్లువెత్తడంతో పాటు 1996 పార్లమెంటు ఎన్నికల్లో 500 మందికి పైగా రైతులు నల్లగొండ ఎంపీ స్థానానికి నామినేషన్లు వేయడం ద్వారా తమ సమస్యను దేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాటి ఎన్నికల్లో బాలెట్ పేపర్‌ను ఒక దినపత్రిక సైజులో ముద్రించాల్సి వచ్చింది. పోలింగ్ బాక్సులు సరిపోక డ్రమ్ములు వినియోగించాల్సి వచ్చింది. మొత్తానికి నల్లగొండ సమస్య దేశం దృష్టికి వచ్చింది.ఓట్ల వేటకు ఎస్సెల్బీసీ..: 1993-94 ప్రాంతంలో తెలంగాణ బిడ్డ, నల్లగొండ ప్రజల కష్టాలు తెలిసిన పీవీ నరసింహారావు ప్రధాని హోదాలో కలుగచేసుకున్న తర్వాతే ఎస్సెల్బీసీకి చాలా అనుమతులు వచ్చాయి. అయినా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలనుంచి శుష్కప్రియాలు శూన్యహస్తాలు విధానమే కొనసాగింది. ప్రతి ఎన్నికలో ఈ పథకం పేరు చెప్పుకోవడం కాంగ్రెస్ నాయకులకు ఆనవాయితీగా మారింది. తర్వాత కాలంలో తెలంగాణ మలిదశ ఉద్యమం తలెత్తిన నేపథ్యంలో 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో రావటం, ఆనాటి ప్రభుత్వంలో టీఆర్ఎస్ భాగస్వామి కావడంతో తొలిసారి బడ్జెట్‌లో ఎస్సెల్బీసీకి కేటాయింపులు ప్రారంభమయ్యాయి. అయితే అటవీ, పర్యావరణ, న్యాయ సమస్యల కారణంగా మూడేండ్లు గడిచిపోయాయి. చివరకు 2007లో సుప్రీం కోర్టు క్లియరెన్స్ ఇచ్చాక లాంఛనంగా పనులు ప్రారంభమయ్యాయి.

**ఎన్నో కష్టాలు..:** అప్పటినుంచి ఆ సొరంగం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ పనుల్లో ప్రమాదాలు జరగడం కొత్త కాదు, గతంలో 2009 అక్టోబర్‌లో వచ్చిన వరదల్లో టన్నెల్ యంత్రం మునిగి పోయింది. దాన్ని బాగు చేసి పని చేయించడానికి 21 నెలల కాలం పట్టింది. భూసేకరణలో మరో సంవత్సరం గడిచింది. యంత్రానికి సమస్యలు, కాంట్రాక్టర్ బిల్లుల సమస్యలు వంటి వాటితో కాలహరణం జరుగుతూ వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అసెంబ్లీలో ఈ పథకం మీద సుదీర్ఘ చర్చ జరిగింది. పథకం కార్యరూపం దాల్చేందుకు పాత ప్రభుత్వం వదిలిపోయిన రూ.150 కోట్లను కేసీఆర్ ప్రభుత్వం చెల్లించింది. కాంట్రాక్టర్ అడిగిన అన్ని సౌకర్యాలు సమకూర్చింది. అయినా పనుల్లో వేగం పుంజుకోలేదు.పలుమార్లు డ్రిల్లింగ్ యంత్రం మొరాయించడం, మట్టి పెళ్లలు కూలిపడడం వల్ల నెలల తరబడి పనులు నిలిచిపోవడం సాధారణమై పో యింది. దీనివల్ల కాలహరణం జరుగుతూ వచ్చింది. ఎన్ని నిధులు కుమ్మరించినా.. ఎంత ఒత్తిడి చేసినా దీని తవ్వకానికి ఎన్నుకున్న టెక్నాలజీ.. డ్రిల్లింగ్ యంత్రం వేగం.. పనుల్లో పెద్ద పురోగతిని సాధించే అవకాశం లేకుండా చేశా యి. గతంలో వరద నీరు ప్రవేశించిన కారణంగానే దాదాపు రెండేండ్లు పనులు నిలిచిపోయిన అనుభవం దృష్ట్యా తాజా ప్రమాద తీవ్రత చూస్తే ఈసారి తిరిగి పనులు ప్రారంభించడానికి ఎంతకాలం పడుతుందనేది ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు.

# నాటకం ఆచరణీయమే



తెలుగు నాటకాలు ఒకప్పుడు దేశవిదేశాల్లోని అనేక రంగస్థలాలకు వన్నె తెచ్చా యి. ఒక లెక్క ప్రకారం తెలుగులో పౌరాణిక చారిత్రక సాంఘిక జానపదాది నాటకాలు రమారమి నాలుగు వేల పైనే అన్న మాటల్లో ఆవంత కూడా అతిశయోక్తి లేదు.రామాయణ, భారత, భాగవతాదులలో కూడా లేని సంఘటనలు మన తెలుగు పౌరాణిక నాటకాలలో ఉన్నాయి. ఆ కల్పిత సంఘటనలే నిజమన్న సామర్థ్యాన్ని సంతరించుకున్నాయి. ఒకప్పుడు తెలుగు నాటకాలకు అంత శక్తి ఉంది.శ్రీరామాంజనేయ యుద్ధం, శశిరేఖా పరిణయం, సీత అగ్నిప్రవేశం, వాల్మీకి ఆశ్రమంలో లవకుశులు, శ్రీరామ శంబూకుల యుద్ధం, కర్ణుని నాయక తేజం వంటి అనేకానేక అంశాలు రామాయణ భారతభాగవ తాదులలో వేరే రకంగా ఉంటాయి. భాగవత పురాణం లో హరిశ్చంద్రుడు సత్య హరిశ్చంద్రుడు అన్నట్లు ఉండ దు. కానీ మన తెలుగు నాటకాలు అనేకానేక పురాణ పాత్రలను మహోన్నత నాయకులుగా తీర్చిదిద్దాయి. ఈ పౌరాణిక చారిత్రక సాంఘిక నాటకాలే తర్వాత తర్వాత సినిమాలుగా వచ్చాయి. ఆ సినిమాలు కూడా అధిక శాతం విజయవంతమయ్యాయి.కొన్ని కొన్ని తెలుగు సాంఘిక సినిమాలలో పౌరాణిక జానపద చారిత్రక ఛాయలు ఉంటాయి. ఉదాహరణకు భాసుని స్వప్న వాసవదత్త నాటకమున వాసవదత్త అవంతిక పేరుతో పద్మావతి దగ్గర ఉంటుం ది. ఆమెను పద్మావతీ దేవి దగ్గరకు మంత్రి యౌగంధరాయణుడు తీసుకువస్తాడు. ఆ సంఘటన ఛాయయే సంప్రదాయం అనే తెలుగు సినిమా మూల కథ అనిపిస్తుంది. ఇలాంటి ఛాయలు మన తెలుగు సినిమాలలో చాలా కనపడతాయి. అలాగే శ్రీకృష్ణ తులాభారం కథాఛాయ శుభలగ్నం అనే సాంఘిక సినిమాలో కనపడుతుంది.

సాహిత్య ప్రక్రియల్లో నాటకానికి విశిష్ట స్థానం ఉంది. అందుకే మహాకవి కాళిదాసు 'నాటకాంతంహి సాహిత్యం' అన్నారు. అనగా అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పర్శించవలసిన అంకం నాటకం అని అర్థం. నాటకం, బాణ, ప్రకరణ, ప్రహసన, డిమ, వ్యాయోగ, సమవాకార, వీథి, అంక, ఈహామృగ వంటి దశ రూపకాలలో నాటకం ఉత్తమమైనది. శ్రవణ సహిత దృశ్య రూపకం నాటకం.కాకతీయుల కాలంలో ప్రదర్శించిన క్రీడాభిరామం కూడా ఒక నాటకమే అని చెప్పవచ్చును. అయితే క్రీడాభిరామంలో నాటక లక్షణాలు లేవని కొందరంటారు. మహా పండితులు చెప్పిన నాటక లక్షణాలు సమస్తం అనుసరిస్తూ నాటకం వ్రాయడం, ప్రదర్శించడంలో తప్పులేదు కానీ భాస మహాకవి వంటి వారు వ్రాసిన 'ఊరు భంగం', 'దూత వాక్యం', 'కర్ణ భారం', 'దూత ఘటోత్కచం', 'పాంచరాత్రం', 'అవిమారకం', 'స్వప్న వాసవదత్తము' వంటి రచనలలో నాటక లక్షణాలు సమస్తం ఉండవు అని కొందరు పండితులు అంటారు.నాటకంలో పదిమందిని ఆకర్షించే సన్నివేశాలు, చక్కని సంభాషణలు, ఆకర్షణీయమైన సంగీతంతో కూడుకున్న పద్యాలు, పాటలు, రంగస్థలంపై ఉన్న నటుల నటన పదిమందిని ఆకర్షిస్తే అలాంటి నాటకాలన్నీ ప్రజాదరణ పొందుతూనే ఉంటాయి. అప్పుడు పండితులు చెప్పిన నాటక లక్షణాలు లెక్కలోకి రావు. నిజం చెప్పాలంటే పండితుల నాటక లక్షణాలకు ప్రజాదరణ పొందిన నాటక లక్షణాలకు సంబంధం ఉండదు.నాటక లక్షణాలలో నాయకుడు ఉత్తముడై ఉండాలి అంటారు. దుష్యంతుడు, హరిశ్చంద్రుడు వంటి నాయకులు ఉత్తములా? అంటే ఎవరి అభిప్రాయం వారిది. ఎవరు ఉత్తములు? ఎవరు మధ్యములు? ఎవరు అధములు? అనే చర్చోపచర్చలు మహా పండితుల నడుమ సాగుతుంటాయి. ఎక్కువ శాతం, నాటక ప్రజాదరణ, పండితుల చర్చోపచర్చలకు భిన్నంగా ఉంటుంది. ఏదేమైనా ఒకప్పుడు తెలుగు నాటకాలు ప్రజలను విపరీతంగా ఆకర్షించాయి. తెలుగు తొలి నాటకం 1860 ప్రాంతాన కోరాడ రామచంద్రశాస్త్రి గారు వ్రాసిన 'మంజరీ మధుకరీయం' అని నాటక చరిత్రకారులు చెబుతున్నారు. తెలుగులో అభిజ్ఞాన శాకుంతలం, నరకాసుర విజయం, వేణీ సంహారము, గయోపాఖ్యానం, ప్రతాపరుద్రీయం, కన్యాశుల్కం, పాదుకా పట్టాభిషేకం, హరిశ్చంద్ర, పాండవోద్యోగ విజయాలు, బొబ్బిలి యుద్ధం, పల్నాటి యుద్ధం, శ్రీకృష్ణ తులాభారం, ప్రమీలార్జునీయం, శ్రీకృష్ణాంజనేయ యుద్ధం, శ్రీరామాంజనేయ యుద్ధం, లవకుశ, భక్త రామదాసు, భక్త ప్రహ్లాద, సతీ అనసూయ, సతీ సావిత్రి, చింతామణి, వరవిక్రయం, నర్తనశాల, శ్రీమత్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర, అల్లూరి సీతారామరాజు, ఛత్రపతి శివాజీ, కురుక్షేత్రం, మాభూమి, కీర్తి శేషులు, రంగూన్ రౌడీ, వసంతసేన, వంటి శమంతకమణి పౌరాణిక వృత్తాంతానికి ఛాయారూపంగా ఎన్.టి.ఆర్. వేటగాడు సినిమా ఉంటుంది. ఇలా పౌరాణికాది కథల ఛాయతో సాంఘిక సినిమాలు రావడం తప్పు కాదు. అయితే పౌరాణిక పాత్రల ఔచిత్యం దెబ్బ తినేటట్లు పౌరాణిక సినిమాలు రావడం మాత్రం మంచిది కాదు. నేడు తెలుగునాట దుష్ట చతుష్టయం లోని ఒకడైన కర్ణుడు కొందరికి నాయకుడుగా కనపడతాడు. నిజానికి వ్యాస భారతం చదివితే ఆ భావన రాదు. పౌరాణిక పాత్రల గుణగణాలను లెక్క కట్టేటప్పుడు యుగధర్మా దులన్నీ గమనించాలి. వ్యాస భగవానుడు ఆ పని చేసాడు. కలియుగ నాటక రచయితలు, సినిమా రచయిత లు ఆ పని చేయలేదు.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, పౌరాణిక కథా పరిధులు పెరిగిన ఆధునిక కాలంలో, స్వయంప్రభ, ప్రమద్వర, ఉలూక రాయబారం వంటి పౌరాణిక నాటికలు, బాసర సరస్వతి చరిత్ర, శ్రీ కాళేశ్వర క్షేత్రమహిమ, ఆర్యభట్ట, వరాహమిహిర, భాస్కరాచార్య ,శ్రీనివాస రామానుజన్, మహావీరాచార్య, బ్రహ్మగుప్త వంటి నాటికలు అక్కడక్కడ ప్రభుత్వేతర పాఠశాలల్లో విద్యార్థుల చేత ప్రదర్శింపబడుతూనే ఉన్నాయి. అయితే ఒకప్పటి తెలుగు నాటకాల ప్రదర్శనల్లా ఇప్పుడు తెలుగు నాటక ప్రదర్శనలు ఉండటం లేదన్నది నిజం.అక్కడక్కడ కొన్ని నాటక పరిషత్తుల వారు నాటక పోటీలను ప్రోత్సహిస్తూ, వర్తమాన సాంఘిక నాటకా లకే ప్రాధాన్యతను ఇస్తున్నారు. కొత్తగా ఆలోచించలేక పోతున్నారు. నేడు నాటకాలకు ఆదరణ కరువైంది. అయితే ఆయా సాంస్కృ తిక ప్రదర్శనలు అధికశాతం సినిమా పాటలకు , షోకేస్ బొమ్మల్లా విద్యార్థులను తయారు చేయడానికి పరిమితం అవ్వడం విచారించవలసిన విషయం. విద్యార్థులతో శాస్త్ర సాంకేతిక పౌరాణిక విజ్ఞాన తెలుగు నాటికలను ప్రదర్శింప చేయడం వలన విద్యార్థులలో తెలుగు భాషా ఉచ్చారణ సామర్థ్యం పెరుగుతుంది. భాషపై పట్టు వస్తుంది. విషయ అవగాహన మీద పట్టు పెరుగుతుంది. బట్టీ తత్వం తగ్గి పరిశోధనా తత్వం పెరుగుతుంది. మన భారతీయ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిధులను తెలుగు నాటికల ద్వారా పెంచవచ్చును. అప్పుడు భారతీయ శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ప్రయోగశాలల వైపు పయనమవుతుంది. ఇలా చేయగలిగితే మన తెలుగు నాటక తేజం శాస్త్రీయ పథాన వికసిస్తుంది.తెలుగు నాట ఒకప్పుడు పౌరాణిక నాటకాల కథాంశాలే అసలు రామాయణ, భారత, భాగవతాదులలోని కథాంశాలు అనుకుంటే, ఆ తర్వాత పౌరాణిక సినిమాలే అసలు రామాయణ, భారత, భాగవతాదులలో కథాంశాలు అని అధికశాతం తెలుగువారు అనుకునే వారు. నేడు పౌరాణిక సినిమాల ప్రభావం తగ్గిపోయింది. ఏదేమైనా పౌరాణిక సినిమా నాలెడ్జే పురాణ నాలెడ్జ్ అని పొంగి పోవడం అశాస్త్రీయం అవుతుంది.

## ఇది బ్రహ్మరాత కాదు ఆకాశమంత అభివృద్ధి సరే!



ఆ ప్రయత్నంలో కాలుష్య కాసారంగా మారుతున్న భూగోళం పరిస్థితి ఏమిటి? అంతా విధి అనుకుంటే ఎంత పొరపాటు! చెమట నీరు చిందించి బ్రహ్మరాతను మార్చుకోవాలి. అంతేకానీ, వ్యక్తిగత వైఫల్యాలను, సామాజిక రుగ్మతలను దేవుడి రాత అనుకొని సరిపుచ్చుకుంటే.. నష్టపోయేది ఎవరు? పిడికిలి బిగించి,తెగించినప్పుడే చేతి గీత మారుతుంది. పరిస్థితులూ చక్కబడతాయని నిరూపించిన నాటకం 'రాత'.

గోవర్ధన్ ఓ సోషల్ వర్కర్. కానీ, గాబరా మనిషి. భార్య కీర్తి అంగన్‌వాడీ కార్యకర్త. వారి కూతురు స్వప్నిక ఎనిమిదో తరగతి విద్యార్థిని. క్రీడలంటే ఆ అమ్మాయికి చాలా ఇష్టం. కోచ్ కిరణ్ స్వప్నికకు కేర్ టేకర్‌గానూ వ్యవహరిస్తుంటాడు. అంగన్‌వాడికి వచ్చే పిల్లల్లో ఎక్కువ మందికి ఊపిరితిత్తుల వ్యాధి సోకుతుంది. ఆ ఊరిలోని చక్రి ప్లాస్టిక్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలే అందుకు కారణమని కీర్తి భావిస్తుంది. అందుకు తగ్గ ఆధారాలతో నివేదిక రూపొందించి పై అధికారులకు ఫిర్యాదు చేస్తుంది.

**తెర వెనుక**

ఫ్యాక్టరీ గురించి కీర్తి ఫిర్యాదు చేయడం ఆ ఇండస్ట్రీ అధిపతి సహించలేదు. అతని కొడుకు అజయ్ రంగంలోకి దిగుతాడు. నంబరు లేని వాహనంతో యాక్సిడెంట్ చేయించి ఆమెను అంతమొందిస్తాడు. భార్య పోయాక గోవర్ధన్ తన ఆశలన్నీ కూతురుపైనే పెట్టుకుని జీవిస్తుంటాడు. తనను ఉన్నత చదువులు చదివించాలని తాపత్రయ పడుతుంటాడు. స్వప్నికకు క్రీడలపట్ల ఉన్న ఆసక్తి గోవర్ధన్‌కు రుచించదు. చదువుకు ఆటంకమని భావిస్తుంటాడు.


గోవర్ధన్ ఇంటికి ఫ్యాక్టరీ అజయ్ వస్తాడు. కీర్తి తమ ఫ్యాక్టరీపై ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోమని గోవర్ధన్‌పై ఒత్తిడి చేస్తాడు. లేదంటే 'నీ భార్యకు పట్టినగతే నీ కూతురికీ పడుతుంద'ని హెచ్చరిస్తాడు. అప్పటికే గోవర్ధన్ కూతురు ఊపిరితిత్తుల వ్యాధికి గురవుతుంది. 'మీ అమ్మాయి క్రీడలు కొనసాగిస్తే ఆమె ప్రాణాలకే ప్రమాదం' అని చెబుతారు వైద్యులు.'మన తప్పులు లేకపోయినా.. ఎందుకు ఇలా జరుగుతుంది నాన్నా? నాకెంతో ఇష్టమైన అమ్మను దేవుడు తీసుకెళ్లాడు? ఇప్పుడు నేను ప్రాణంగా ప్రేమించే ఆటలను వదిలేయమని చెబుతున్నారు. ఇదెలా న్యాయం?' అని ప్రశ్నిస్తుంది స్వప్నిక.'మనం పుట్టక ముందే మన తలరాతను బ్రహ్మ రాస్తాడు తల్లి. అతను ఎలా రాస్తే మనం అలా బతకాల్సిందేనమ్మా' అంటాడు గోవర్ధన్.'ఎందుకలా తలరాతలు రాస్తాడో బ్రహ్మనే అడుగుతాను' అంటూ స్వప్నిక నిద్రలోకి జారుకుంటుంది. అప్పుడు ఆమెకో కల వస్తుంది.. అందులో స్వప్నిక బ్రహ్మలోకంలో ప్రవేశిస్తుంది. తన పరిస్థితి గురించి బ్రహ్మ దేవుణ్ని నిలదీస్తుంది.'నా తప్పేమీ లేదమ్మా. నేను అందరి తలరాతలను అందంగా, సుందరంగా, సమంగా రాస్తానమ్మా. మీ మానవులే స్వార్థంతో అంతా చిందరవందర చేసుకుంటారు. అన్నం పెట్టిన చేతులనే నరుక్కుంటున్నారు. అభివృద్ధి పేరుతో అమానుషంగా వ్యవహరిస్తున్నారు. ప్రకృతి వినాశనానికి, పర్యావరణ విధ్వంసానికి కారకులవుతున్నారు. నీకు ఇలా అవ్వడానికి మీ అమ్మ అర్ధంతరంగా గతించడానికి ఆ కరడుగట్టిన స్వార్థపరులే కారణమమ్మా' అని విశదపరుస్తాడు బ్రహ్మదేవుడు.

**'పరిశ్రమలు లేకపోతే ఉద్యోగాలు ఎలా స్వామి?' అని స్వప్నిక ప్రశ్నిస్తుంది.**

'పరిశ్రమలు కావాలి. ఉద్యోగాలు కావాలి. కానీ, ప్రజల ప్రాణాలు తీసేవిగా కాకుండా పర్యావరణహితంగా జనావాసాలకు దూరంగా ఉండాలి' అని ఉపదేశిస్తాడు. సత్యం బోధపడిన స్వప్నిక తన ఊళ్లో చక్రి ప్లాస్టిక్ ఇండస్ట్రీస్‌ను మూసేయించే వరకు తనదైన పంథాలో పోరాటం చేయాలని నిర్ణయించుకుంటుంది.అనారోగ్యంగా ఉన్నా పట్టుదలతో తండ్రిని ఒప్పించి, కోచ్ సహకారంతో ప్రాక్టీస్ ప్రారంభిస్తుంది. ఆ సందర్భంలో.. 'ఎవరైనా ఏ ప్రమాదం, ఏ రిస్కూ లేకుండా బతికేస్తామన్న గ్యారంటీ ఏమైనా ఉంటుందా నాన్నా? మన చేతుల్లో ఏం లేదు. మానవ ప్రయత్నం తప్ప' అని స్వప్నిక అంటుంది. జీవన సత్యం తెలిపే మాటలివి. ఆ దృఢ సంకల్పంతో పాల్గొన్న స్వప్నిక జాతీయ స్థాయి క్రీడల్లో విజయం సాధిస్తుంది. మీడియా ముందు'మా అమ్మ చావుకు, ఎంతోమంది పిల్లల అనారోగ్యానికి కారణమైన చక్రి ప్లాస్టిక్ ఫ్యాక్టరీ వంటి వాటిని జనావాసాల నుంచి తొలగిస్తే తప్ప తన గెలుపునకు అర్థం లేదు' అని ప్రకటిస్తూ ప్రాణాలు వదులుతుంది. ప్రభుత్వం స్వప్నిక ఆశయ సాధనకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవడంతో కథ ముగుస్తుంది.'బ్రహ్మ రాతకు అనుగుణంగా జీవితాలు నడవవని, మనిషి చేష్టల వల్లే అతని జీవితం దుఃఖమయం అవుతుంద'ని 2500 సంవత్సరాల క్రితం గౌతమ బుద్ధుడు చెప్పిన విషయాన్ని ఈ 'రాత' నాటిక మరో రూపంలో కళ్లకు కడుతుంది. అంతేకాదు పిల్లలను తమ సహజమైన అభిరుచులకు అనుగుణంగా ఆరోగ్యంగా, హాయిగా ఎదగనివ్వాలనే వైజ్ఞానిక భావనను పెద్దలకు తెలియజేసింది. అందుకే ఈ నాటిక పెద్దలను, పిల్లలను అలరించింది. ఆలోచింపజేసింది. ఈ నాటిక ప్రదర్శించిన ప్రతిచోటా బహుమతులను గెలుచుకుంటున్నది.

## ఫీచర్స్‌తో టాప్ రేపుతున్న స్మార్ట్ ఫోన్లు

# రూ.20 వేలల్లో ది బెస్ట్ ఇవే మరి





ప్రస్తుతం ప్రపంచంలో స్మార్ట్ ఫోన్స్ హవా నడుస్తుంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండాల్సి పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి నెలా సరికొత్త కొత్త ఫోన్‌లు లాంచ్ అవుతున్నాయి. అయితే భారతదేశంలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్లను ఇష్టపడుతున్నారు. కాబట్టి ప్రస్తుం రూ. 20 వేల ధర పరిధిలో అందుబాటులో ఉన్న బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్లపై ఓ లుక్కేద్దాం. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది. ఐక్యూ జెడ్-9 స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో ఆధారంగా పని చేస్తుంది. ఈ ఫోన్ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకర్షిస్తుంది. బ్యాక్ కెమెరా విషయానికి వస్తే 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌తో జత చేసిన 50ఎంపీ ప్రైమరీ సెన్సార్ ఉంటుంది. అలాగే 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 8 జీబీ ం 128 జీబీ వేరయంట్‌లో వచ్చే ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే 44 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ ఫోన్ ధర రూ.19,998గా ఉంది.

**1 / 5**

మోటో జీ 85 ఫోన్ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్-3 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది బ్యాక్ కెమెరా సిస్టమ్‌లో 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. అయితే ఫ్రంట్ కెమెరా హై-రిజల్యూషన్ సెల్ఫీల కోసం 32 ఎంపీ సెన్సార్ ఆధారంగా పని చేస్తుంది. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5000ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఈ ఫోన్ ధర రూ.19,198గా ఉంది.

మోటో జీ 85 ఫోన్ స్నాప్‌డ్రాగన్ 6ఎస్ జెన్-3 ఆక్టా-కోర్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల పీఓఎల్ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది బ్యాక్ కెమెరా సిస్టమ్‌లో 50 ఎంపీ ప్రైమరీ సెన్సార్, 8 ఎంపీ అల్ట్రా-వైడ్ లెన్స్ ఉన్నాయి. అయితే ఫ్రంట్ కెమెరా హై-రిజల్యూషన్ సెల్ఫీల కోసం 32 ఎంపీ సెన్సార్ ఆధారంగా పని చేస్తుంది. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇచ్చే 5000ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఈ ఫోన్ ధర రూ.19,198గా ఉంది.

**2 / 5**

వన్ ప్లస్ నార్డ్ సీఈ-4 లైట్ 5 జీ ఫోన్ 1,080 %ఇ% 2,400 పిక్సెల్ రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ స్ర్కీన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 695 చిప్‌సెట్‌తో పని చేసే ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేస్తుంది. 50 ఎంపీ సోనీ లైట్-600 ప్రైమరీ సెన్సార్‌తో ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో వచ్చే ఈ ఫోన్ 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది.

వన్ ప్లస్ నార్డ్ సీఈ-4 లైట్ 5 జీ ఫోన్ 1,080 %ఇ% 2,400 పిక్సెల్ రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ స్ర్కీన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 695 చిప్‌సెట్‌తో పని చేసే ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేస్తుంది. 50 ఎంపీ సోనీ లైట్-600 ప్రైమరీ సెన్సార్‌తో ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్, 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో కూడిన డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో వచ్చే ఈ ఫోన్ 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 5,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుంది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది.

**3 / 5**

రియల్ మీ పీ1 స్మార్ట్ ఫోన్ 2400 %ఇ% 1080 పిక్సెల్‌ల రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో పని చేస్తుంది. ఈ ఫోన్‌కు మూడేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్‌లు, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ కూడా ఇస్తుంది. మీడియా టెక్ 7050 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ సోనీ లైట్ 600 ప్రైమరీ, 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌ల ఆధారంగా పని చేస్తుంది. సెల్ఫీ, వీడియో కాలింగ్ అవసరాలను నిర్వహించడానికి 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ.18,999గా ఉంది. రియల్ మీ పీ1 స్మార్ట్ ఫోన్ 2400 1080 పిక్సెల్‌ల రిజల్యూషన్‌తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ఎమోఎల్ఈడీ డిస్‌ప్లేతో పని చేస్తుంది. ఈ ఫోన్‌కు మూడేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్‌లు, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ కూడా ఇస్తుంది. మీడియా టెక్ 7050 ప్రాసెసర్‌తో పని చేసే ఈ ఫోన్‌లో 50 ఎంపీ సోనీ లైట్ 600 ప్రైమరీ, 2 ఎంపీ సెకండరీ సెన్సార్‌ల ఆధారంగా పని చేస్తుంది. సెల్ఫీ, వీడియో కాలింగ్ అవసరాలను నిర్వహించడానికి 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతునిస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ.18,999గా ఉంది.

**4 / 5**

ఇన్ఫినిక్స్ నోట్ 40 ఎక్స్ స్మార్ట్ ఫోన్ అల్ట్రా నారో బెజెల్ 120 హెచ్‌జెడ్ ఎమో ఎల్ఈడీ డిస్‌ప్లేతో పిన చేస్తుంది. ఈ ఫోన్ గేమింగ్, స్ట్రీమింగ్‌కు అనువైనది. డ్యూయల్ వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ వంటి ఫీచర్లతో 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 108 %పీ% ట్రిపుల్ బ్యాక్ కెమెరా ఈ ఫోన్ ప్రత్యేకతలుగా ఉంటాయి. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జర్, 15 వాట్స్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో పని చేస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ ద్వారా పని చేసే ఈ ఫోన్ ధర రూ.13,99గా ఉంది. ఇన్ఫినిక్స్ నోట్ 40 ఎక్స్ స్మార్ట్ ఫోన్ అల్ట్రా నారో బెజెల్ 120 హెచ్‌జెడ్ ఎమో ఎల్ఈడీ డిస్‌ప్లేతో పిన చేస్తుంది. ఈ ఫోన్ గేమింగ్, స్ట్రీమింగ్‌కు అనువైనది. డ్యూయల్ వీడియో రికార్డింగ్, సూపర్ నైట్ మోడ్ వంటి ఫీచర్లతో 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 108 %పీ% ట్రిపుల్ బ్యాక్ కెమెరా ఈ ఫోన్ ప్రత్యేకతలుగా ఉంటాయి. 33 వాట్స్ ఫాస్ట్ ఛార్జర్, 15 వాట్స్ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో పని చేస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ ద్వారా పని చేసే ఈ ఫోన్ ధర రూ.13,99గా ఉంది.

# హ్యుందాయ్ కార్లు ప్రియం




ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తన వాహన ధరలు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకు లోనుకావడం, లాజిస్టిక్స్ ఖర్చులు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని కంపెనీ డైరెక్టర్, సీవోవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. కొత్త మాడల్‌తోపాటు పాత మాడళ్లకు కూడా ఈ ధరల పెంపు వర్తించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.5.92 లక్షల విలువైన గ్రాండ్‌ఐ10 నియోస్ నుంచి రూ.46.05 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5 మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

# పెళ్ళిళ్ళ సీజన్‌తో నగలకు భారీ డిమాండ్
# మళ్ళీ పెరిగిన పసిడి, వెండి రేట్లు

ఏడాది చివరి నెలకు వచ్చేశాం.. చివరి త్రైమాసికంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపిక అయ్యాక డాలర్ బలపడుతోంది. దీంతో దేశీయంగా బంగారం,వెండి ధరలు కొంత మేర దిగి వచ్చాయి. అయితే పెళ్ళిళ్ళ సీజన్ మొదలు కావడంతో నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. దీంతో పసిడి ప్రియులు నగల కొనుగోలుకి ఆసక్తిని చూపించారు. అయితే గత మూడు రోజులుగా దేశీయంగా తగ్గిన బంగారం, వెండి ధరలకు కళ్ళెం పడింది. ఈ రోజు పసిడి , వెండి ధరలు మళ్ళీ పెరిగాయి. పెట్టుబడుదరులతో పాటు సామాన్యులు కూడా కొనుగోళ్ళపై ఆసక్తిని చూపిస్తుండడంతో మళ్ళీ పసిడి ధరలకు రెక్కలు వచ్చాయి. అదే బాటలో వెండి కూడా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు(డిసెంబర్ 6 వ తేదీ శుక్రవారం) తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత కొన్ని రోజులు దేశీయంగా తగ్గిన గోల్డ్, సిల్వర్ ధరలకు ఈ రోజు బ్రేక్ పడింది. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్‌లో బంగారం ధర మళ్లీ పెరిగింది. శుక్రవారం ఉదయం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 130 పెరిగింది. దీంతో ఈ రోజు రూ.77,900లకు చేరుకుంది.





**తెలుగు రాష్ట్రాల్లో నేటి పసిడి ధర**

శివ ధనుస్సుని శ్రీ రాముడి కంటే ముందు ఎవరు ఎత్తారో తెలుసా. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.77,900లుగా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,410లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగారాలైన విజయవాడ, విశాఖ పట్నం, వరంగల్, పొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి.

**దేశంలోని ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధర**

దేశ రాజధాని హస్తినలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,560లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78, 050లకు చేరుకుంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410లుగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,7900లకు చేరుకుంది. చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.7,1410 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790లకు చేరుకుంది. బెంగళూరు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790 0 లుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధర కూడా స్వల్పంగా నమోదు అయింది. వెండి ధర కిలోకు ఏకంగా రూ. 1200 పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో ఈ రోజు కిలో వెండి ధర మళ్ళీ రూ. 101,100 లకు చేరుకుంది. అయితే దేశ రాజధాని డిల్లీలో కిలో వెండి ధర రూ. 92,100లుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు ఈ రోజు మళ్ళీ పుంజుకోవడానికి కారణం పెళ్ళిళ్ళ సీజన్.. స్థానిక నగల దుకాణంలో ఉన్న డిమాండ్ అని తెలుస్తోంది.

# వడ్డీ రేట్లు యధాతథం..




**రెపోరేటు 6.50 శాతంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్**

దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తి ని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. నుండి ఉపశమనం ఇవ్వలేదు. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

## ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ

# లక్ష డాలర్లు దాటిన బిట్‌కాయిన్ విలువ

దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పుష్ప-2 సినీ ప్రపంచాన్ని దున్నేస్తూ దూసుకుపోతోంది. పుష్ప-2 ను 'ది రూలర్' క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే..! సినీ ప్రపంచంలో ఇది రూల్ చేస్తుంటే.. సరిగ్గా ఇదే సమయంలో 'క్రిప్టో' ప్రపంచంలో బిట్‌కాయిన్ రూల్ చేస్తోంది..! క్రిప్టో కరెన్సీలో రారాజుగా వెలుగొందుతున్న బిట్‌కాయిన్ విలువ తాజాగా లక్ష డాలర్ల స్థాయిని దాటి రికార్డు సృష్టించింది. క్రిప్టో ప్రపంచంలో 'ది రూలర్'గా ఎవరికీ అందనంత ఎత్తుకు చేరుకుంది. క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరిగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది. నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు.



**ఆల్ టైమ్ రికార్డు ధర**

ధర 7 శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో %వి%102,656.65 వద్ద ప్రస్తుతం ట్రేడవుతోంది. ట్రేడింగ్ సెషన్‌లో బిట్‌కాయిన్ ధరలు గరిష్టంగా 103,900.47కి చేరుకుంది. ఈ ట్రెండ్ చూస్తుంటే ఏ రకంగా చూసినా దీని ధర మరింత పెరిగే అవకాశం ఉందని క్రిప్టో మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ ధర త్వరలో 1.25 లక్షల డాలర్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. వచ్చే ఏడటాది జనవరి 20 తర్వాత బిట్‌కాయిన్ ఈ ధరకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. అప్పటికి డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. అలాగే క్రిప్టోకరెన్సీ, దాని మార్కెట్‌కు సంబంధించి కొన్ని సానుకూల ప్రకటనలు, నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉంది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (%ూజుజ%)కు అధిపతిగా పాల్ ఆట్కిన్స్‌ను నియమించనున్నట్టు ట్రంప్ ఇప్పటికే సంకేతం ఇచ్చారు. ఆయన గతంలో %ూజుజ% కమిషనర్‌గా క్రిప్టో పాలసీ రూపకల్పనకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌కు నేతృత్వం వహిస్తున్న గ్యారీ గెన్స్‌లర్ కఠినమైన నిబంధనలు, స్క్రూటినీ అమలు చేస్తున్నారు. ట్రంప్ నాయకత్వం సరళీకృత విధానాలతో ముందుకెళ్లనుంది. అందుకే క్రిప్టో మార్కెట్ సానుకూలంగా స్పందిస్తోంది.

**మారిన ట్రంప్ వైఖరి**

డోనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా లేరు. ఆయన మొదటి పర్యాయం అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో క్రిప్టో కరెన్సీని ఒక 'స్కామ్'గా అభివర్ణించారు. అయితే ట్రంప్ హయాంలో కార్పొరేట్ ట్యాక్స్ తగ్గించడం వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరిగి అది క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులను ప్రోత్సహించింది. తర్వాత క్రిప్టో ప్రపంచం సామర్థ్యాన్ని గ్రహించిన ట్రంప్.. తాజా ఎన్నికల ప్రచారంలో తనను తాను "క్రిప్టో-ఫ్రెండ్లీ"గా ప్రకటించుకోవడంతో పాటు అమెరికాను క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మార్చుతానని ప్రకటించారు.

# వాటి జోలికి వెళ్లొద్దు సెబీ

అనామక ఆన్‌లైన్ వేదికల ద్వారా లభించే అన్‌లిస్టెడ్ డెట్ సెక్యూరిటీస్‌తో జాగ్రత్తగా ఉండాలని, వాటికి జోలికి వెళ్లరాదని గురువారం ఇన్వెస్టర్లను మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ హెచ్చరించింది. ఈ అన్‌రిజిస్టర్డ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై ఎటువంటి నియంత్రణా ఉండదని, మదుపరుల రక్షణ వ్యవస్థ కూడా లేదని ఓ ప్రకటనలో సెబీ పేర్కొన్నది. కంపెనీల చట్టం 2013ను ఉల్లంఘిస్తూ 200లకుపైగా ఇన్వెస్టర్లకు అన్‌లిస్టెడ్ సెక్యూరిటీస్‌ను అక్రమ సంస్థలు ఆఫర్ చేస్తున్నాయని సెబీ గుర్తించింది. ఈ క్రమంలోనే పైవిధంగా మదుపరులను అప్రమత్తం చేసింది. వీటిలో పెట్టుబడులు పెడితే చాలా ప్రమాదమని గుర్తుచేసింది. కాగా, లిస్టెడ్ డెట్ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఆథరైజ్డ్ స్టాక్‌బ్రోకర్లు నిర్వహించే రిజిస్టర్డ్ ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్స్‌ల్లోకి మాత్రమే వెళ్లాలని ఈ సందర్భంగా సెబీ సూచించింది. ఇదిలావుంటే గత 30 రోజుల్లో ఎలాంటి లావాదేవీలు జరుపని క్లయింట్స్ ఖాతాల్లోని ఫండ్స్ సెటిల్మెంట్‌కు సెబీ నడుం బిగించింది. 3 పనిదినాల్లో సమస్యను పరిష్కరించేలా స్టాక్ బ్రోకర్లకు సెబీ సూచిస్తున్నది. అలాగే ఈక్విటీ మార్కెట్లలో క్లోజ్ యాక్షన్ సెషన్‌ను సెబీ పరిచయం చేయాలని చూస్తున్నది. దేశంలోని ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో స్టాక్స్ క్లోజింగ్ ధర నిర్ధారణకే దీన్ని ప్రతిపాదిస్తున్నది. ఇక ఎక్స్ఛేంజీల రిపాజిటరీ ప్లాట్‌ఫామ్‌పై ఐపీవో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిందిగా మర్చంట్ బ్యాంకర్లను సెబీ ఆదేశించింది. మరోవైపు ఫిజికల్ సెటిల్మెంట్ తప్పనిసరిగా ఉన్న డెరివేటివ్స్ మార్కెట్‌లో సెటిల్మెంట్ రిస్క్‌లను పరిష్కరించేందుకు ఫ్యూచర్స్‌లోకి ఐటీఎం ఆప్షన్స్ డివాల్వింగ్‌పై ఓ కన్సల్టేషన్ పేపర్‌ను సెబీ ఇచ్చింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332